శ్రీ గౌరీ వివాహము

S/no 460.

శ్రీ గౌరీ వివాహము

పద్యకావ్యము

ఇది

శ్రీ రాజా మృత్యుంజయ నిశ్శంకబహద్దరు
సంగంవలస జమీన్దారుగారిచేత
విరచింపబడి
శ్రీమన్మహామహోపాధ్యాయ శ్రీమత్ప
రవస్తు వేంకటరంగాచార్యులయ్యవారలు
గారిచే పరిశీలనామోదములనొంది

వైశాఖపట్టణమునందలి
ఆర్ష ముద్రాశాలయందు ముద్రింపబడి
ప్రకటింపబడియె
శాలివాహనశకాబ్దంబులు ౧౮౧౭
A. D. 1895 సం॥ ఫిబ్రవరి నెల 19 ది
శ్రీజయనామసం॥ మాఘ బ॥ ౧౦ మంగళవారము

1895
Arsha Press Vizagapatam
Publisher S. P. S. Jagannathaswamy
Ayyavaralugaru
Printer D. Guranna.

శ్రీరామ-

శ్రీరస్తు.

శ్రీశుభం భవతు-

అవిఘ్నమస్తు-

శ్రీసాయిగురవేనమః :

శ్రీగౌరీవివాహః

ప్రథమాశ్వాసప్రారమ్భః॥

శ్రీశివా శితికంఠ శ్రీపార్వతీశ్వరా।
శ్రీశుభంబులనొసగి శీఘ్రమునబ్రోవు॥
విఘ్నములు రాకుండ విఘ్నరాజును దలఁతు।
భారతికిభక్తితో ప్రణతులొనరింతు॥ శ్రీశివా॥౧॥
విష్ణుముఖదేవులకు వినయనతులొనరించి।
వేంకటరంగగురు వినుతింతుమదిని॥ శ్రీశివా॥౨॥
సంగమవలసేశ సకలలోకాధీశ।
విశ్వేశ్వరస్వామి విఖ్యాతనామా॥ శ్రీశివా॥ 3 ॥
ఇలనిందువంశమున నెలమితోబేరొందున్న।
నియతమృత్యుంజయ నిశ్శంకనృపతి॥ శ్రీశివా ॥౪॥
నీకంకితంబుగా నేనేర్చురీతిచే।

గౌరీవివాహంబు కథనుగా జేతు॥ శ్రీశివా॥ ౫ ॥
మును భారతమునందు మునులు చెప్పినరీతి ।
పరిణయవివరణ బరికించి చెపుదు॥ శ్రీశివా॥౬॥
ఉత్తరదిశయందు నుత్కృష్టమై వెలయు ।
హిమవంతమను పేరజమరు నగమొకటి॥ శ్రీశివా॥౭॥
దేవతాస్థానమై తేజరిల్లుచునుండు ।
పుష్పఫలారామపూర్ణమై యొప్పు॥ శ్రీశివా॥౮॥
స్థలజలజంబుల సంలలితంబై యొప్పు ।
సర్వఫలవృక్షముల సరణిజైనొప్పంచు॥ శ్రీశివా॥౯॥
కస్తూరిజవ్వాది ఘనమైన వాసనలు ।
గుబ్బుమ్మరిల్లుచునుండు నెమ్మిమీరగను॥ శ్రీశివా॥౧౦॥
అఖిలజనంబులు నతివేడ్కగొనియాడు ।
నతసతి మేనక యనుపత్నిగలదు॥ శ్రీశివా॥౧౧॥
ఆమెప్రాగ్జన్మమున నపరినఫలముచే ।
డాహ్లాదచిహ్నముల్ దగదాల్చియుండె॥ శ్రీ॥౧౨॥
మెలతలానందింప మేనకాదేవికిని ।
పుత్రికారత్నంబు పుట్టి వర్ధిల్లె॥ శ్రీశివా॥౧౩॥
అంతట హిమవంతు డానందమున్నడై ।
భూరిసంభావనల్ భూసురులకిచ్చె॥ శ్రీశివా॥౧౪॥
నామకరణము సేయ నగరాజు యోచించి ।

బంధుజనులను జూచి పలికె మోదమున ॥శ్రీశి॥౧౫॥
పేరుబెట్టగవలయు పెద్దలందఱుగూడి।
యనుచుబ్రార్థనజేయ నాబంధుజనులు॥శ్రీ॥౧౬॥
పర్వతపుత్రియైనె పరగగావుననీమె।
పార్వతియనిపేరు పరగునంచనిరి ॥శ్రీశివా॥౧౭॥
తమపరినుమయని తల్లిదండ్రులచేత।
తగనొందెనామంబు తరుణీలలామ ॥శ్రీశి॥౧౮॥
అగజసోదరుడైన యామైనాకుండు।
నబ్ధితోసఖ్యంబు నమరంగజేసె ॥శ్రీశివా॥౧౯॥
తల్లిదండ్రులకును దనిపిరెట్టింపంగ।
తగువిద్యములుసేసె తరుణినవ్వుచును ॥శ్రీ।౨౦॥
జలిబిలిమాటలును జెలువొందవాడుచును।
ముదితలతోడను మాతలాడుచును ॥శ్రీశి।౨౧॥
మువ్వలమురిడీలు మ్రోయంగనంఘ్రుల।
మురిపెంపునడలచే ముద్దుగుల్కుచును।శ్రీశి॥౨౨॥
చిరుతప్రాయంబునకు జెలువౌనలంకృతుల్।
చివ్వారిధరియించి చెలులతోనాడె ॥శ్రీశి॥౨౩॥
నీటుగాబాల్యంబు నివ్వటిల్లగనంత।
యతివకునుయౌవనం బమరివెలకెక్కె ॥శ్రీ॥౨౪॥
మెరుపుతీగనబాలె మెలతమెయికాంతిచే।

చందురుని గేరెను చానవెమ్మోము ॥శ్రీశివా॥ ౨౫॥
కలువ రేకులబోలె కలికికన్నులతీరు।
శ్రీకారములబోలె చెలియకర్ణములు ॥శ్రీశి॥ ౨౬॥
సంపెంగమొగ్గతొ సాటియౌనవచ్చు।
కాంతిచేజెలువొందె కాంతనాసికయు॥శ్రీ॥ ౨౭॥
గళము శంఖమురీతి కమనీయమైయొప్పె।
పూలదండలవెన్నె పొలతిబాహువులు ॥శ్రీ॥ ౨౮॥
పొలతికిచనుదోయి పొడజూపెపొలయలుగ।
పొక్కిలిసురపొన్నపూబోలియలరె ॥శ్రీశి॥ ౨౯॥
గరితకు మధ్యంబుగగనమైయొప్పెను।
ఇసుకదిన్నెలబోలెనింతిజఘనములు॥శ్రీశివా॥ ౩౦॥
అరటిబోదెలబోలె నతివపెందొడలెన్న।
వరిపొట్టలనుమీరె వనితజంఘికలు ॥శ్రీశి ॥ ౩౧॥
కమఠంబులనుబోలె కలికిప్రపదంబులు।
పదములుపద్మ సంపదలజెన్నొందె॥శ్రీశివా॥ ౩౨॥
నక్షత్రకాంతిచే నఖములుభాసిల్లె।
నెలకళల్భంగిని నెలతవర్ధిల్లె ॥శ్రీశివా॥ ౩౩॥
ఈరీతిశ్రీగౌరి హిమవంతుదరినుండ।
నతితోడయుక్తుడై నగరాజునలరె॥శ్రీశివా॥ ౩౪॥
వీణపాణినిబూని విష్ణుసంకీర్తనలు।

నాశముఁగ జేయుచును నారదుఁడువచ్చె॥ శ్రీశి॥ ౩౫॥
వచ్చినమౌనిఁగని పరభక్తియుక్తుఁడై।
పూజానమస్కృత్యల్పొందుగాఁ జేసె॥ శ్రీశి॥ ౩౬॥
ముదితసంతుష్టుఁడై యామౌనివర్యుఁడు।
ఆశీఃపరంపర లలరంగఁ జేసె॥ శ్రీశివా॥ ౩౭॥
ఈగిరిజాదేవి నీశుఁడు పెండ్లాడి।
తనయర్ధదేహంబు తప్పకను జేయు॥ శ్రీశివా॥ ౩౮॥
అనినారదుఁడుపలికి యరిగె నిస్పృహుఁడై।
యదివిని హిమవంతుఁడానందమొందె। శ్రీశి॥ ౩౯॥
ఆగౌరిదేవియును నతిసంతసమునొంది।
చెలికత్తెలనుజూచి చెలిమినిట్లనియె॥ శ్రీశివా॥ ౪౦॥
శశిధరుండెక్కడ సకియనేనెక్కడ।
నను జెందుటెక్కడ నాఁతిరో వినవె। శ్రీశివా॥ ౪౧॥
అనివిరహార్తయై యాపార్వతీదేవి।
శివునిచిత్తమునందుస్థిరముగానిలిపె॥ శ్రీశివా॥ ౪౨॥
అంతట శ్రీశంభుఁడాదక్షపుత్రిక।
నెడబాసినది మొదలేమితోఁచకను॥ శ్రీశివా॥ ౪౩॥
ఉండి దాక్షాయణియుర్విధరేంద్రునకు।
తగపుత్త్రియైయుంటతా నెఱుంగుచును॥ శ్రీశివా॥ ౪౪॥
ఆగిరితటమున నమరు నుపవనమందు।

దపము సేయుచుంబా నెదగ శంకరుండు॥ శ్రీశివా॥ ౪౫॥
అవిగని హిమవంతు డాత్మజాతను జూచి।
యధికమోదముతోడ నపుడిట్టులనియె॥ శ్రీశి॥ ౪౬॥
నాచిన్నవెలదూన నాముద్దుత్మమా।
నీకేళివనములో నీలకంఠుండు॥ శ్రీశివా॥ ౪౭॥
తపము సేయగబూని తగనిచ్చగాపున।
తనిపరిచర్య లటవరో నీవు॥ శ్రీశివా॥ ౪౮॥
సేయగావలయును శీతాంశుధరుసేవ।
సకలశుభంబులు చాలనీకొసగు॥ శ్రీశివా॥ ౪౯॥
మునులసేవలుసేయు ముదితలునీసాటి।
వారలెగారెయన వనితయుప్పొంగి॥ శ్రీశివా॥ ౫౦॥
తనమదికోరికలు తగదీర్చుహరుడని।
హర్షంబుతోడుత నాయుమాదేవి॥ శ్రీశివా॥ ౫౧॥
బాలచంద్రునిబోలు ఫాలప్రదేశమున।
కస్తూరితిలకంబు క్రమముగాదిద్ది॥ శ్రీశివా॥ ౫౨॥
కన్నులకాటిక కమనీయముగనుంచి।
మేల్కావిరవికను మేలుగాదొడగి॥ శ్రీశివా॥ ౫౩॥
జిలుగుబుటేదార్చీరె హొయలుగగట్టి।
ఆభరణభూషితయై చెలువుమీర॥ శ్రీశివా॥ ౫౪॥
వచ్చి శంకరుగాంచి హెచ్చుమోహముచేత।

ఆనందభరితయైయాగౌరిదేవి॥ శ్రీశివా ॥౫౫॥
నెచ్చెలిచాటున నీటుగానిలచుండి।
కరయుగంబులుమోడ్చిహరునిసేవించి ॥ శ్రీశి ॥౫౬॥
నీలకంఠునిదరిసినిల్చు నెలతనుజూచి।
ఆశ్చర్యమునుబొందియాభృంగియనియె ॥ శ్రీశి ॥౫౭॥
స్వామిదేవకన్యక సాన్నిధ్యముననొక।
లావణ్యవతివచ్చె లలితముగనిల్చె ॥ శ్రీశివా ॥౫౮॥
తపమువిఘ్నముసేయదలచినట్లున్నది।
వామదేవమహేశ వనమువెడలింతు ॥ శ్రీశివా ॥౫౯॥
అనవినిభృంగికి నామహేశుండనియె।
పరిచర్యసేయను పణతిదావచ్చె ॥ శ్రీశివా ॥౬౦॥
అనవినియాభృంగి యతివినయంబుతో।
పరమేశ్వరునిజూచి పలికెనిట్లనుచు ॥ శ్రీశివా ॥౬౧॥
వెరచినేజెప్పెద వినుముమహాదేవ।
కమలాక్షితోగలపి కరుణదప్పెదరో ॥ శ్రీశి ॥౬౨॥
అనివిన్నవించిన యాభృంగినటుజూచి।
చిరునవ్వుమోముతో శివుడప్పుడనియె ॥ శ్రీశి ॥౬౩॥
అంతపనేలను నతివపరిచర్యలను।
చేయనిమ్మనుచును సెలవిచ్చెనంత ॥ శ్రీశివా ॥౬౪॥
అనుపమవేషయై యాపార్వతీదేవి।

పరిచర్య నెపముచే దరిజేరియుండె॥ శ్రీశివా ॥ ౯౫॥
అతిమనోహరమైన యతివసౌందర్యంబు,
సరసిచూచుచుమోహ నుండతి మోహమొందె॥ శ్రీ॥ ౯౬॥
హృత్వాంతరము లుండు టెరిగి శ్రీశంకరుడు।
సాత్త్విక భావమును సడలంగ జేసె॥ శ్రీశివా॥ ౯౭॥
ఆసమయంబుననమరు లింద్రుని గూడి।
యజునితో నర్హరి వారతి సంభ్రమమున ॥ శ్రీశివా ॥ ౯౮॥
లోకేశ యీరేడు లోకములు బాధించు।
తారకాసురుద్రుంచి తగరక్ష సేయు॥ శ్రీశి ॥ ౯౯॥
అనివిన్నవించిన నాబ్రహ్మదేవుండు।
పలికెనిట్లనుచును భావించి మదిని ॥ శ్రీశివా ॥ ౧౦౦॥
పార్వతీశ్వరులకు బరగపుత్రుడు బుట్టి।
తారకాసురునణచు తథ్యంబుగాను ॥ శ్రీశి॥ ౧౦౧॥
కావున వారల గలయునటొనరించ।
శాంతులేడేరును ఘనులార వినుడి ॥ శ్రీశివా॥ ౧౦౨॥
అనిన నింద్రాదులు నతివేడుకలనొంది।
మన్మధురాకను మదిగోరిరపుడు ॥ శ్రీశివా॥ ౧౦౩॥
మదనుడింద్రునియాజ్ఞ మన్నించి వేగమున।
రాచిలుక బూన్చిన రథమధిష్ఠించి ॥ శ్రీశివా॥ ౧౦౪॥
సతిరతీదేవియును సరసను గూర్చుండ।

సరసోక్తులాడుచు సవిలాసుడగుచు॥ శ్రీశివా॥ ౨౫॥
వచ్చియుండు హరిని గాంచి వరసను సాదరములు।
గావించి రతిశచి కడనుంచెనంత॥ శ్రీశివా॥ ౨౬॥

అమరేంద్రుడతిమోద మందియా మునికి।
సభాసనంబిచ్చి యతని శుభమడిగి॥ శ్రీశి॥ ౨౭॥
మానోత్సుక్తులాడిన మహనుడెందు నిజూచి।
యతివినయంబుతో నప్పుడిట్లనియె। శ్రీ॥ ౨౮॥
నీకరుణగలిగిన నిజమురుద్రుండనైన।
యలగిననాకేమియు భయంబనిన॥ శ్రీశివా॥ ౨౯॥

వినుమునా విన్నపము శచీకరి వెన।
తారకాసురుడను దైత్యుడుగలడు॥ శ్రీశివా॥ ౩౦॥
వానిని వధియింప వశముగాదెవ్వరికి।
శివునికొమరుండైన సేనానికక్క॥ శ్రీశివా॥ ౩౧॥
కావునను మత్తోడ గలియంగ హరుగూర్చ।
నిన్నుగోరితిమిది నిశ్చయంబలర॥ శ్రీశివా॥ ౩౨॥
ఇట్లు గావించిన నీవుపరిణయఫలము।
శిష్టరక్షణ నీవు సిద్ధముగ గలుగు॥ శ్రీశివా॥ ౩౩॥
అనినవిని కందర్పుడతిమదయుక్తుడై।
పాకశాసనునితో బలికె మోదమున॥ శ్రీశివా॥ ౩౪॥

అలవసంతుని సహాయము గొనియే గద।
శివయుశివుడును గల్గు సిద్ధవనమునకు॥ శ్రీశివా॥౮౪॥
పరివారుభయముల నేకముగజేసెదను।
నావిరిశరమున నాత్రాణగనుము॥ శ్రీశివా॥౮౫॥
ఆమిసమెఱవేసి యాయింద్రునకు మ్రొక్కి।
చనియె సౌధంబునకు సతితోడగూడి॥ శ్రీశివా॥౮౬॥
శయ్యపై శయనించు సమయంబున మురతి।
చెక్కొటచేయుజేర్చి చింతించిపలికె శ్రీశివా॥౮౭॥
ప్రాణేశ నామనవి బాగుగావినవయ్య।
బలవద్విరోధంబు బాగుగా దెల్పుదు॥ శ్రీశివా॥౮౮॥
హరునితపోవిఘ్నమయిన మేలింక నీకు।
మనకేమికీడైన మాన్పలేడతడు॥ శ్రీశివా॥౯౦॥
సామాన్యదేహుడు సకలదేవార్చితుడు।
హరియంతవాడతడరసి చూడగను॥ శ్రీశివా॥౯౧॥
మనకేమి సేమమని మారుని మ్రొక్కరించ।
పుష్పబాణుండపుడు పూబోణికనియె॥ శ్రీశివా॥౯౨॥
భామినీ యీయవస్థ భ్రమమానుమేమున।
గానిమ్ము దేవతల కార్యమును మాన॥ శ్రీశివా॥౯౩॥
అనిన నారతిదేవి మనమున నలుకొనె।

కాగలకార్యములు గాకపోవనుచు॥ శ్రీశివా॥ ౭౮॥
పతిమాటకెదురాడ బనియేమి లేదని।
పతి చెంత దానపుడు పవళించి యుండె॥ ౭౯॥

శ్రీశివాశితికంఠ శ్రీపార్వతీశ్వరా॥
శ్రీశుభంబులనొసగి శీఘ్రమునబ్రోవు॥

శ్రీరామ.

శ్రీరస్తు.

శ్రీశుభం భవతు.

అవిఘ్నమస్తు.

శ్రీవాయుగురవేనమః.

శ్రీ గౌరీవివాహః

ద్వితీయాశ్వాసప్రారంభః.

శ్రీశివా శితికంఠ శ్రీ పార్వతీశ్వరా।
శ్రీశుభంబులనొసగి శీఘ్రమున బ్రోవు॥

అంత ప్రభాతమునందు మేలుకొని మరుడు।
పయనమై వెడలెదన పత్నితో కూడ॥ శ్రీశివా॥ ౧॥
ఒంటిబాపడువలె నొప్పుచునుదయించె।
వేగుచుక్క పొడుపు విధివశము గాను॥ శ్రీశివా॥ ౨॥
దీనతగలరతి దేవియాననమున।
చంద్రబింబము తొంటిఛాయ నెకలరె॥ శ్రీశివా॥ ౩॥
అరుణోదయంబున నలరువిల్తుడు జనె।
హరువాశ్రమంబున కతి వేగమునను॥ శ్రీశివా॥ ౪॥
అంత వసంతుడు నలరువిల్తుఁ గూడి।

ఆవనమునందు విహారములు సలిపె॥ శ్రీశివా॥ ౫॥
ఆసహాయమునందు నలరులుః కసించె।
శుకపికధ్వనులచే శోభ జెన్నొందె॥ శ్రీశివా॥ ౬॥
మలయమారుతములు మందముగాపీచె।
మధుకరములరొదల్ మానుగాహెచ్చె॥ శ్రీశి॥ ౭॥
అప్పుడప్పార్వతి యనుగు చెలులైయున్న।
కలవాణి నవమాలి కలత్రోడగూడి। శ్రీశివా॥ ౮॥
వనకేళి జేయుచు దనచెలులనుజూచి।
హరుసేవకాలస్య మాయెగాయనిన। శ్రీశివా॥ ౯॥
కలవాణినవమాలికలు చిరునవ్వుతో।
ననిరిగౌరినిజూచి యతివేడ్కలలర॥ శ్రీశివా॥ ౧౦॥
అతిసుందరుండైన యాయీశుదయజెంది।
మెలగినమేలగు నెలతరో వినవే॥ శ్రీశివా॥ ౧౧॥
మావంటిచెలులతో మరియేమిపనిలేదు।
ఈశునిచెంగట నెలమితో మెలగు॥ శ్రీశివా॥ ౧౨॥
మేమునన్నదిమంచి మేలనియుంటిమి।
నీమదికోరికల్ నిజముగా దెలసి॥ శ్రీశివా॥ ౧౩॥
అనిమేలమాడిన యాచెలులను జూచి।
చిఱునవ్వుపాటునచెలియదానని యె॥ శ్రీశివా॥ ౧౪॥
నేనెవ్వరికిపనుల్ నేర్పునజేయంగ।

జాలనుజనియెద జననిసన్నిధికి ॥ శ్రీశివా ॥ ౧౫ ॥
అనిపైటజీరాడ నతివేగజను చెలి ।
చెయిబట్టినిలిపియా చెలియ చాననియె ॥ శ్రీ ॥ ౧౬ ॥
కలవాణిమాటల కలిగిజనమందదా ।
హాస్యంపుమాటలకాగ్రహముదగునా ॥ శ్రీశి ॥ ౧౭ ॥
శంకరుపరిచర్య పొంకముగ జేయుమని ।
సీతంద్రడినిను వేడ్క నియమించియుండె ॥ శ్రీశి ॥ ౧౮ ॥
కావునగురునాజ్ఞ కడమీరియుండుట ।
తగదనీకెప్పుడు తరుణివినమ్మ ॥ శ్రీశివా ॥ ౧౯ ॥
అనుచునుబోధించి యంబికాదేవిని ।
శశిధరుసేవకు సమకూర్చిరంత ॥ శ్రీశివా ॥ ౨౦ ॥
పార్వతిశంభుని పజ్జ' కుజ' నుదెంచి ।
జడవిప్పయత్నించి జంకెగంగదుమ ॥ శ్రీశివా ॥ ౨౧ ॥
మేనబూసినభూతి మేలుగామడువబో ।
భోగిభూతభృకులభూరిభయమొందె ॥ శ్రీ ॥ ౨౨ ॥
గళనైల్యమునుదుడువ గాబోయిభీతిలె ।
పులికలపేరులను బొందుగాజూచి ॥ శ్రీశివా ॥ ౨౩ ॥
వలువశాగప్పను వనితయాలోచింది ।
పులిచర్మమునుజూచిబలుభీతినొందె ॥ శ్రీశివా ॥ ౨౪ ॥
పరితినైనమ హేశునిమొయినంట ।

నలువిగాకపుడుండె నలినాయతాక్షి॥ శ్రీశివా॥ ౨౫॥
అయినచో నెటులుండు హరుఁడతివిశ్వచే।
దపము సేయుచును దానుపవనమునందు॥ శ్రీశి॥ ౨౬॥
ఈశుసిజపమాల నింతిదాధరియించి।
తనతారహారమును దనరనందిచ్చె॥ శ్రీశివా॥ ౨౭॥
ఇదితరియనియెంచి మదనుండునీశుపై।
వడి నేసె సుమబాణవర్గమింపొంద॥ శ్రీశివా॥ ౨౮॥
చలితమనస్కుఁడై శంభుండుయోచించి।
యలరువిల్తుదహించె నగ్ని నేత్రమున॥ శ్రీశివా॥ ౨౯॥
ఆసమయమునందు నావసంతుడు బారె।
ఆశలెల్లను జెదిరె నాపక్షిచయము॥ శ్రీశివా॥ ౩౦॥
అంతట హిమవంతు డతిభీతియుక్తుఁడై।
తనపుత్రి పార్వతిని దగదోడితెచ్చె॥ శ్రీశివా॥ ౩౧॥
కడుఖేదుకను మేన కాదేవియొద్దను।
నునిదియప్పుడు దైన్యమును నుండిరంత॥ శ్రీశి॥ ౩౨॥
ఆరతిదేవియువార్తస్వరముతోడ।
నవనిపైబొరలుచు నతిదుఃఖపడుచు॥ శ్రీశివా॥ ౩౩॥
శంకరుని శాంకరిని పొఁకపర్చదలంచె।
శివునికేమపకృతి సిద్ధముగ జేసె॥ శ్రీశివా॥ ౩౪॥
పరమేష్ఠియాజ్ఞచే బరగనింద్రాదులు।

మచ్చరమెక్కించిమరుకాల్చిమరుని॥ శ్రీశివా॥ ౩౫॥
హారుకంఠమంటకునవ్వగించిరిగాని।
కావంగలేరైరి ఘనులుమమ్మిపుడు॥ శ్రీశివా॥ ౩౬॥
అమరేంద్రుడెక్కడ నావసంతుండేడి।
అహాహామమ్మునజూడ నైనరారైరి॥ శ్రీశివా॥ ౩౭॥
నేను పాతివ్రత్య నియతిచేనుగ్రముగ।
మూడులోకములునిర్మూలముగజేతు॥ శ్రీశి॥ ౩౮॥
అనియప్పుడాసాధ్వి మనమునజింతించె।
పరులనుహింసించపరహానియనుచు॥ శ్రీశివా॥ ౩౯॥
పతితోసహగమనంబు బాగుగాజేసిన।
కైవల్యపదవిని గాంచెదననుచు॥ శ్రీశివా॥ ౪౦॥
అగ్నిప్రవేశంబు నమరజేయగబూని।
అనలంబుదరిచేరి యారతీదేవి॥ శ్రీశివా॥ ౪౧॥
సకలలోకాధీశ సర్వేశ్వరాయని।
నాదేవునాజ్ఞచే నశరీరవాణి॥ శ్రీశివా॥ ౪౨॥
వనితరోనీకును వైధవ్యమిలలేదు।
అంగసంభూతుడనంగుడై వెలయు॥ శ్రీశివా॥ ౪౩॥
తానంగయుక్తుడై దగనీకునెప్పుడు।
గానవచ్చునుసుమ్ము కడుసుందరముగ॥ శ్రీశివా॥ ౪౪॥
మాంగళ్యలోపంబు మరినీకునెప్పుడు।

శాదుసుఖ్యానుచును రహిమీరగలికె ॥శ్రీశివా॥౪౫॥
అంతరతిదేవియు నతిముద మొందుచు।
తనకాంతుతోఁగూడితగసుఖంబుండె॥శ్రీశివా॥౪౬॥
అప్పుడప్పార్వతియు నాత్మమనోరథ।
వికలత్వమునకయి వెతజెందిమదిని ॥శ్రీశివా॥౪౭॥
తరుణేందుధరు డేలయరుదెంచి నాకేళి।
వనమున తపమును నొనరంగజేసె ॥శ్రీశివా॥౪౮॥
పరిచర్యకై నేను పరమేశుదరిజేరి।
పతియత డేయనుచు భావించనేల ॥శ్రీశివా॥౪౯॥
అంతటమదనుండు నలరు బాణములేయ।
వేలయాతనినణచె నీలకంఠుండు ॥శ్రీశివా॥౫౦॥
ప్రియునకునీరీతి ప్రేమలేకుండిన।
నారూపమదియేల నాదువయసేల ॥శ్రీశివా॥౫౧॥
అనిబహువిధంబులచే నకాంతయుండగా।
హరుడు కైలాసగిరి కరిగె వేగమున ॥శ్రీశివా॥౫౨॥
అరిగియేకాంతమున నతివిరహార్తుడై।
శయ్యపైవసియించెసతిదలంపుచును॥శ్రీశివా॥౫౩॥
పరిపరివిధముల భావించుచున్నడై।
హరుడుండ నాభృంగియుయొవిట్లనుచు॥శ్రీశి॥౫౪॥
దేవరమీమని తీరుబాటినయంత।

కనుపీకారంబుగా కాన్పించెనపుడు||శ్రీశివా||౪౪||
ఎన్నడు లేదిట్లు చిన్నబోవుటయేమి|
దాచక సెలవిమ్ము దయతోను సామి||శ్రీశివా||౪౫||
అనభృంగిగని హరుం డనియెనుత్తరంతో|
కామిని నేడబాసి కంటిపికలతను||శ్రీశివా||౪౬||
కనులగట్టిన యట్లు కాంత దోచుచునుండు|
గావున నే నెటుల గందు పార్వతిని||శ్రీశివా||౪౭||
ఆనవినియాభృంగి హాసంబుతో బలికె|
కాంతగాదదిమహా కాళిగనుదోచె||శ్రీశివా||౪౯|
గాకున్న నచటను గరిమతో నుండక|
నీటకేలుపాడకట్లు చింత వేగమున||శ్రీశివా||౫౦||
సామిమిమ్మునబట్టి సగము సేయకపోదు|
చిన్నెలును వన్నెలును చింతించి చూడ||శ్రీశి||౫౧|
ఏమట కానియా యింతి నెల్లయినను|
చూడక తాళనని శూలిముట్లనియె||శ్రీశివా||౫౨||
ఎరుకులవేషమున వేగి నెలతను జూచి|
వచ్చెదననిపలికె వామదేవుండు ||శ్రీశివా||౫౩||
అనవిని భృంగియో యయ్య సేవకురాలు|
వలెనేను మీ వెంట వచ్చెదను సామి ||శ్రీశివా||౫౪||
అను ముంజిలికనభృంగి వామహేశుడుచూచి|

యనిమోదానప్పుడుహర్షమలరంగ॥ శ్రీశివా॥౧౫॥
నీ వెఱ్ఱి మొఱ్ఱులను నీచేష్టలను మాని।
చక్కగానుండుమని ముక్కంటియనిన॥ శ్రీశి॥౧౬॥
వినవయ్య మనబ్రతుకె వెఱ్ఱిమొఱ్ఱిగనుండ।
మఱి మంచిచేష్టలు మనకేలగలుగు॥ శ్రీశివా॥౧౭॥
అనుకొని యాయిద్దరతి వేడుకలుమీర।
వెనుకల వేషమున వేగిరాగిరికి॥ శ్రీశివా॥౧౮॥
హరుడపుడు తనచిహ్నము నుపడనీకుండ।
కరములందును పూల గాజులను దాల్చిగ॥ శ్రీశి॥౧౯॥
గిలుకు మట్టెలు వేళ్ల చెలువంద ధరియించి।
కుచ్చుల బావిలీల్ గుమ్మటీల్ మరియు॥ శ్రీశివా॥౨౦॥
పచ్చల బొగడలు బవిరలు మొదలగు।
కర్ణభూషణములు కర్ణముల మెరయ॥ శ్రీ॥౨౧॥
ముక్కు నబలు కెంపు ముంగర భాసిల్ల।
పెక్కురతనపుపూసపేర్లు జెన్నొంద॥ శ్రీశివా॥౨౨
శిరమున నవరత్న శృంగారమైనట్టి।
బుట్టనొక్కటి యూనిపొలుపుమీరగను॥ శ్రీశివా॥౨౩॥
పూర్వము విష్ణుండు భువనమోహినియైన।
కరణిని దావచ్చె గరకంఠుడటకు॥ శ్రీశివా॥౨౪॥
అతని వెంటనే యారూఢెం బెభృంగియును।

తోటిమెరుకలసాని సాటివై వెలసి॥శ్రీశివా॥౨౫॥
బత్తిలో మెరుగుచు పరమేశు వెంటను।
తాటిబుట్టను తన తలపైదబెట్టి॥శ్రీశివా॥౨౬॥
గాజుపూసలపేర్లు కంఠమునధరియించ।
ముక్కెరబొట్టది ముక్కునను వెలుగ॥శ్రీశివా॥౨౭॥
ఇత్తడికమ్మల విరువొందచెవులందు।
హత్తించిసవతిని అపుడుతిట్టుచును॥శ్రీశివా॥౨౮॥
కొత్తయల్లిక గిలుకుత్తులు మోగ్రియుంది।
వాయించికొంచును వచ్చెశివువెంట॥శ్రీశివా॥౨౯॥
శివునియోగంబున శీఘ్రంబుగా భృంగి।
పార్వతియింటికి బరగంగజనియె॥ శ్రీశివా॥ ౩౦॥
చనియెరికెతవలె బనిబూనిబిచ్చంబు।
నడుగుచునెరుకనుకడుజెప్పదొడగె॥ శ్రీశివా॥౩౧॥
అవ్వావోయవ్వమా యవ్వమారాజవె।
యవ్వభాగ్యముగలిగియలరారునీవు॥శ్రీశివా॥౩౨॥
పాడిపంటలుగలిగి ప్రబలుదువెయవ్వ।
సిరిగలతల్లివై సిద్ధముగనీవు॥శ్రీశివా॥౩౩॥
కొడుకులకోటవై కూడియుండెదవవ్వ।
చుట్టాలసురభివై సొంపొందునీవు॥శ్రీశివా॥౩౪॥
బంధుగులుగలిగిన భాగ్యవతివేయవ్వ।

అమ్మవారమ్మవా రమ్మవారనుచు। శ్రీశివా॥౮౫॥
జగదమ్మజగదమ్మ జగదమ్మ వినుమమ్మ।
బంగారుకాలికి బాగ। మొక్కెదనే॥ శ్రీశివా॥౮౬॥
అమ్మదోసెడు ముష్టి నందివ్వవేగమే।
బుర్రిగాడికిముద్ద బువ్వబెట్టమ్మ॥ శ్రీశివా॥౮౭॥
పోడిగాడిప్పుడు చూడునీపైబత్తి।
గలిగిజంజమ్మని కడువేగవచ్చె॥ శ్రీశివా॥౮౮॥
నీరొట్టెయిప్పుడు వేతబడనున్నది।
నీకోర్కెగట్టెక్కు నిజముగానమ్మ॥ శ్రీశివా॥౮౯॥
అనవినిపార్వతి యామెరుకులదాని।
నెరుకయడిగెదనని నెనరుగాబలికె॥ శ్రీశివా॥౯౦॥
అవు నెమెరుకులదాన యడిగనట్లిచ్చెద।
తార్కాణముగజెప్పు తరుణినాకోర్కె॥ శ్రీ॥౯౧॥
అని గౌరియడిగిన నామాయయెరికిత।
చెప్పెనుఒకమాట నొవ్వగావుడు॥ శ్రీశివా॥౯౨॥
ఎరుకజెప్పుటకిప్పు డేమితోచదునాకు।
నాయవస్థనువినుము వాతిరోనీవు॥ శ్రీశివా॥౯౩॥
నాపతినన్నును నాబవతిగణములను।
విడచెదానొకకొండ వెలదుకనుకూడ॥ శ్రీశి॥౯౪॥
వలసితిరుగుచునుండె వానిజాడను నేను।

వచ్చియుంటివిసుమ్ము వనితవినుమమ్మ॥ శ్రీ॥౯౫॥
మూచాయలేగాని మూటిగాజెప్పంగ।
జాలనునిజమును వీలుగాజెప్ప॥ శ్రీశివా॥౯౬॥
మామెరుకలసాని మానుగానిద్దరి।
నున్నదినిజమును నొప్పుగాజెప్ప॥ శ్రీశివా॥౯౭॥
అనవిని చెలిబిల్చి యతివేడ్కతో బంచె।
యెరుకలసానికై యతివేగమునను॥ శ్రీశివా॥౯౮॥
ఎరికెతదరిజేరి యెలనాగబిలికెను।
నిముషోడితెమ్మనె నిమిషమెడలేక॥ శ్రీశివా॥౯౯॥
రావమ్మయోయమ్మ రాజసమేలనె।
యతివేగమునను మాయమ్మసన్నిధికి॥ శ్రీశివా॥౧౦౦॥
అనిన నెరుకలసాని యతిముదమొదవంగ।
నెరుకొ యెరుకో యనుచు నింపుతో వచ్చె॥ శ్రీ॥౧౦౧॥
వచ్చిన యెరికతను వరముగాపార్వతి।
జూచియద్భుతమొందె సుదతియందముకు॥ శ్రీ॥౧౦౨॥
రత్నపీఠమునందు రమణినికూర్చుండ।
నియమించకపటవు నెలతయిట్లనియె॥ శ్రీశి॥౧౦౩॥
ఎరుకవారలు గలరెందరైనను మాకు।
సరివత్తురే యెరుకలపవారలో వినవె॥ శ్రీశివా॥౧౦౪॥
మమ్మునలోకసామాన్యముగదలచకుము।

కొన్నితార్కాణములు కొమ్మనే చెపుదు॥శ్రీ॥౧౦౫॥
పద్మజురాణికి పరిణయంబౌటమా।
మెరుకనేగాదటే యెంచిచూడగను॥శ్రీశి॥౧౦౬॥
పాకశాసనురాణి పరిణయంబౌటయు।
మామెరుకనెకాదెమహనీయముగను॥శ్రీశి॥౧౦౭॥
గరిమగామాడు లోకముల శుభంబులు।
మామెరుక నేసుమ్ముమానుగానయ్యె॥శ్రీశి॥౧౦౮॥
తరుణిసీమదికోర్కె తార్కాణముగజెప్పి।
తనకోర్కె లందుదునుతప్పకనునేను॥శ్రీశి॥౧౦౯॥
ఆమాటలన్నియు నతివేడ్కతోవిని।
యాగౌరితనమది నలరంగదలచి॥శ్రీశివా॥౧౧౦॥
ంగారుచేటలో పలముత్యములబోసి।
మున్నూరుతనహస్తమునబట్టి వేగ॥శ్రీశివా॥౧౧౧॥
ఫాలభాగమునందు పరమభక్తిగనుంచి॥
ప్రమొక్కియిట్లనుచునుముదితమదితలచె॥శ్రీ॥౧౧౨॥
ముక్కంటి సామికిజక్కగా దయవచ్చి।
నన్నేలుదు పెండ్లాడు దిమ్మమీరగను॥శ్రీశి॥౧౧౩॥
అనితలచిముత్యముల నాచేటలోబోసి।
నచినాక్షి యందిచ్చె కలువొందగాను॥శ్రీశి॥౧౧౪॥
ఆపుడు లేనగవొప్ప నాముదుకలసాని।

ఆత్మదైవములనెట్టనుచుదలపోసి॥శ్రీశివా॥౧౧౫॥
సామినీయప్పటి సక్కరధనుడయో।
దామోదరయ్యయో దైవములరాయ॥శ్రీశి॥౧౧౬॥
యేదాలుబమ్మకు యిచ్చినయోతండ్రి।
మాధవరాయుడా మమునేలువేల్పా॥శ్రీశి॥౧౧౭॥
బూదారరూపంబుబొందినయోసామి।
ఆదినారాయణయఖిలాండనాథ॥శ్రీశివా॥౧౧౮॥
సిమ్హాదిరప్పన్న సీతారామనాయకుడ।
నల్లనగుదేవర వాసమ్ముల్లయ్య॥శ్రీశివా॥౧౧౯॥
తెల్లనితిరుమణి దిద్దినయోసామి।
నీకుమొక్కెదనిప్పుడునీలాద్రినాథ॥శ్రీశివా॥౧౨౦॥
శోకతోనాకన్ని చెప్పదడెలుపుమీ।
బెజవాడలోనున్న పేరయినదుర్గ॥శ్రీశి॥౧౨౧॥
ఉజనీమహంకాళి యోయాదినీసతి।
నిక్లేశినారాయణి భద్రకాళి॥శ్రీశివా॥౧౨౨॥
వికటింపకుమినీవు విశదపరచెదనేను।
మాయాపురీశ్వరుని మరిగినదేవి॥శ్రీశివా॥౧౨౩॥
ఓయాదిలచ్చిమి యోలోకములమాత।
యోడకనాకెపుడు దోడుగావలయు॥శ్రీశి॥౧౨౪॥
ఓబమ్మయిల్లాల యోసరసపతిదేవి।

మో బారతి దేవి మోపలుకు మాత॥శ్రీ శివా॥౧౨౫॥
పరగంగ నాజిహ్వ బాయకనుండుమీ।
యెరుక జెప్పెడి వేళ మరువకను నీవు॥ శ్రీశి॥౧౨౬.
ఇగనాలు దొలగించు నిగిసేశమూరితి।
సగినాలు లెస్సగా పొగగా జేయు॥ శ్రీశివా॥౧౨౭॥
ఉల్లంబులోసల్పు డెల్లజేజేలార।
కొల్లాపురీ దెపికోరెద నె నిన్ను॥శ్రీశివా॥౧౨౮॥
ఆశించి యీదుండి యాత్మలోఁదలచిన।
తలపులీడేర్చుమీ తారాగణముగను॥శ్రీశి॥౧౨౯॥
ఈకాంతవనము నాయెడవచ్చునట్లుగా।
వాకియ్యరేనాదు వదనమునసిలిచి॥శ్రీశివా॥౧౩౦॥
అనియొంటి వాల్గంటినంటితి ననియెంచి।
కేలు కేల నమర్చి మెలెరుక చెప్పె॥శ్రీశివా॥౧౩౧॥
ఓయమ్మోయో దెవి యోభాగ్యశాలి వె।
భాగ్యములుగల చెయ్యి పతిష్ఠ చెయ్యి॥శ్రీశి॥౧౩౨॥
సంతానములుగల చల్లనినీ చెయ్యి।
కొడుకులకోట్లవై కొమరండవమ్మ॥శ్రీశివా॥౧౩౩॥
ఒకరి తలపుజేసి యొకకోరికనుకోరి।
దొడ్డ మేలడిగితివి చెడ్డ లేదమ్మ॥శ్రీశివా॥౧౩౪॥
ఆవికా యొపండొయని యడుగుచునునాన్నవు।

కల్లమోసజమొయని కడుభ్రమసినావు॥ శ్రీ॥ ౧౩౫॥
అవునో కాదో యని యాత్మలో దలవితే।
చేకూడవో లేక చేకూడుననుచు॥ శ్రీశివా॥ ౧౩౬॥
తడబడుచున్నావు తరుణిరో వినవమ్మ।
కాయగాదది పండు కాంతవినవమ్మ॥ శ్రీశివా॥ ౧౩౭॥
కల్ల గాదది నిజముకలికిరో వినవమ్మ।
శీఘ్రమే చేకూడు సిద్ధమిది నమ్ము॥ శ్రీశివా॥ ౧౩౮॥
ఏకోపు కార్యమన నీకోపు కార్యమిది।
తలపుతా గ్రాణముగ తప్పకను జెపుదు॥ శ్రీశి॥ ౧౩౯॥
స్త్రీపురుష భేదములు సిద్ధముగ జెప్పెదు।
మగవారిపై తలపు మగువరో వినవె॥ శ్రీశివా॥ ౧౪౦॥
ఎదలో దలంచితివి యెన్నాళ్ళకో యని।
యొకటి రెండో మూడో యొప్పుగా ననిన॥ శ్రీశి॥ ౧౪౧॥
పండ్లు తరుణిగాదు యెంచనాగ వినమ్మ।
కొద్దిలోన మహూపు కొ లతిలేదుండ॥ శ్రీశి॥ ౧౪౨॥
చోడగాడిని కూడి చోద్యంబుగా నీవు।
తక్కొరబి కొర్రలదనరింపలికెదవె॥ శ్రీశివా॥ ౧౪౩॥
అప్పుమునము మెచ్చి యకకో రెక్కలిచ్చెదవె।
యిప్పుడును సాధుకిక్కడనె నామనశ శివా॥ ౧౪౪॥
పాడగట్టియున్నాడు పాలకమగడౌ మనని।

నీకునుగనబడవు   నాకుగనిపించు।శ్రీశివా॥౧౪౫॥
మేనువణంకెను   మెయిచెమటబుట్టెను।
చాలపులకరింపు   మేలుగాగలిగె॥శ్రీశివా॥౧౪౬॥
నీపైనిదయవచ్చె   నెమ్మితోబెండాడు।
శీఘ్రముగనీకోర్కె   సిద్ధముగునమ్మ॥శ్రీశివా॥౧౪౭॥
నాబుట్టుశోడని   నమ్మించిపలికిన।
నానందముబెంది యతిపిస్మయమున॥శ్రీ॥౧౪౮॥
ఇదియేమియావింత   యెతికత్తలెందైన।
వచ్చెచెప్పరెకొన్నివరుసశకునములు॥శ్రీశి॥౧౪౯॥
మొక్కినేనడిగిన   నిక్కముగనాకోరె।
నీయెరుకలసామి యింపుగనుజెప్పె॥శ్రీశివా॥౧౫౦॥
ఉచ్చబాడిచిసయట్లు   లచ్చముగాజెప్పె।
సెరికతగాదిదియెంది మాడగను॥శ్రీశివా॥౧౫౧॥
నాపాలిశివకృప   నాశౌముగనీమూతిగ।
మైయవతరించెనని హర్షంబునొంది॥శ్రీ॥౧౫౨॥
ఇచ్చెలిమెచ్చినే   నేమిచ్చుహానసు।
జగములనిచ్చినను   జాలవిశెంకి॥శ్రీశివా॥౧౫౩॥
ఈనిమల్లెపూదండ   దనప్రియుమెడనేయా।
నటులముక్తాహారమతివ మెడవైచె॥శ్రీశివా॥౧౫౪॥
మరియునునవరత్న   మయభూషణంబులు।

విలువైనచీరెలువిడెమొసంగుచును॥శ్రీశివా॥౧౪౪॥
తగురీతినీళాల తగదయనుంచుమణి।
వినయోక్తులాడిన వెలదికిట్లనియె॥శ్రీశివా॥౧౪౬॥
ఇపుడేమినీతల పీడేరినప్పుడు।
నీభాగ్యమంతయును నిజముగావాది॥శ్రీశి॥౧౪౭॥
అనగనదినిజమని యాపార్వతీదేవి।
వినయమునవెరికితను ఏడొల్కెవ్వెంత॥శ్రీశి॥౧౪౮॥
పగతిపశుపతి వేగమేపతియగు।
ననుచునాత్మనుదలదియతివచింతింప॥శ్రీశి॥౧౪౯॥
తపముసేయకకాని దగసిద్ధిగాదని।
తల్లిదండ్రులయాజ్ఞదగబొందియపుడు॥శ్రీ॥౧౫౦॥
జడలువల్కలములు సరవితోధరియించి।
గౌరీశిఖరమునకు గౌరిచాజనియె॥శ్రీశివా॥౧౫౧॥
అచ్చటనివసించి యతిఘోరతపమును।
జేయనారంభించె సిద్ధముగనంత॥శ్రీశివా॥౧౫౨॥
నిబిడగర్జనలతో నీరదంబులుగూడి।
తళతళమెరసి జలధారలన్గురియ॥శ్రీశివా॥౧౫౩॥
బట్టబయలునవిల్చి బలునిత్యమండగా।
శిరసుపైజలధార లెరవొందగురిసె॥శ్రీశి॥౧౫౪॥
ఇట్లువర్షాకాల మింపులోవెల్లించ।

హిమసాంద్రముగవచ్చె హేమంతఋతువు॥శ్రీశివా॥
ఇట్టిదుస్సహమైన హేమంతఋతువందు।
జలమధ్యమందుండి సతితపము జేసె॥శ్రీశి॥౧౬౬॥
ఘీష్మంబుగావచ్చె గ్రీష్మఋతువంతటను।
వెలదియావేడిమికి వెరపేమిలేక॥శ్రీశివా॥౧౬౭॥
పంచాగ్ని మధ్యమున పరమనిష్ఠనునిల్చి।
తపముజేయుచునుండె తరుణియచ్చోట॥శ్రీ॥౧౬౮
ఆఘోరతపముచే నవనివణంకెను।
సర్వభూతములును చాలభయమొందె॥శ్రీశి॥౧౬౯
అంతటశంకరుండతి మోదమొప్పంగ॥
వటువేషమునవచ్చె వనితసన్నిధికి॥శ్రీశివా॥౧౭౦
తనఫాలభాగమున దగనూర్ధ్వపుండ్రము।
పాలాశదండంబు బరగహస్తమున॥శ్రీశివా॥౧౭౧॥
లలితమధ్యంబున నలరమౌంజినిజుట్టి।
పొలుపొందుపావలను పొందుగామెట్టి॥శ్రీ॥౧౭౨॥
పచ్చకౌపీనంబు బాగుగాధరియించి॥
దరివచ్చుభక్తుంగని దగుశిష్యుజేసి॥శ్రీశివా॥౧౭౩॥
అతనిశిరమందు నజినపుస్తకములు।
చెలువొందగానుండి చెలిమిమీరగను॥శ్రీ॥౧౭౪॥
పదియునారేడుల ప్రాయపుబాలుడై।

బాలసూర్యునివలెబలుతేజమొప్ప॥శ్రీశివా॥౧౨౫
వామనమూర్తివలె వచ్చిపావనమైన।
గౌరీతపోవనముగనెసంతసమున॥శ్రీశివా॥౧౨౬॥
ఫలపుష్పచయముచే విలసిల్లువనమందు।
తనజపాంతమునందు దగజెలులగూడి॥శ్రీ॥౧౨౭॥
మితఫలాహారంబు మేలిమిగాజేసి।
వేదికపైనియూవెలదికూర్చుండె॥శ్రీశివా॥౧౨౮॥
ఆపార్వతినిజూచి యతిమోహామగ్నుడై।
వటువేషధారియగు వామదేవుండు॥శ్రీ॥౧౨౯॥
సర్వజ్ఞుడయ్యును సామాన్యతనుబూని।
యతివసౌందర్యమునకతిలోలుడగుచు॥శ్రీ॥౧౩౦॥
ఈబాలనేలీలనెనసెదనోయనుచు।
నింతిసమీపమునకెలమితోవచ్చి॥శ్రీశివా॥౧౩౧॥
అప్పుడుచెలికత్తెలతనిగనిగౌరితో।
ప్రియమలరబల్కిరినయమొప్పగాను॥శ్రీశి॥౧౩౨॥
నీపాలిశివుడువలె వేషారగావచ్చె।
దగుబ్రహ్మచారివైతనరినమూర్తి॥శ్రీశివా॥౧౩౩॥
ఇట్టివారలపూజ సింపాందజేసిన।
నిఖిలశుభంబులునీకబ్బుచుగగల్గు॥శ్రీశివా॥౧౩౪॥
అటుగాననీతని కతిభక్తిచేమ్రొక్కు।

దివసలొందుము తేజరిల్లగను॥ శ్రీశివా॥౧౮౫॥
అనగౌరి యాతని కర్ఘ్యపాద్యములిచ్చి।
నతి జేసియుచితాసనముసమర్పించె॥ శ్రీశి॥౧౮౬॥
అకపటవటుడు దా నాశీర్వదించెను।
శీఘ్రమేవవివాహసిద్ధిరస్తనుచు॥ శ్రీశివా॥౧౮౭॥
ఆసమయమునిట్లనె నాసనాసీనుడై।
యతివనుజూచి యత్యానందముగను॥ శ్రీశి ౧౮౮॥
ఎవ్వరిదానవే యింతినీపేరేమి।
యేలతపమొనరించె దివ్వమునంద॥ శ్రీశి॥౧౮౯॥
హిమగిరితనయవో యౌవనలక్ష్మివో।
నిజముగాదెల్పుము నీకేల నేత్రి॥ శ్రీశివా॥౧౯౦॥
తెలిపిన నీకోర్కె ఫలితముగాజేయ।
జాలుదుజవ్వని జాలమికనేల॥ శ్రీశివా॥౧౯౧॥
అనిననప్పార్వతి యతిలజ్జనొందుచు।
తనచెలికలవాణిగనిననడియవియె॥ శ్రీశివా॥౧౯౨॥
వినుమయ్యయీకన్య తనయహిమవంతునకు।
పార్వతియనుపేర బరగుచునుండు॥ శ్రీశి॥౧౯౩॥
శివునిపెండ్లాడుటకు చిత్తముదృఢపర్చి।
తపముజేయుచుండెనె తథ్యముగనిచట॥ శ్రీశి॥౧౯౪॥
అనినబ్రహ్మచారివెస పక్కున నవ్వి।

అనురాగమున నిట్టులనియె నుమతోడ॥ శ్రీశి॥ ౯౫॥
ఎకసక్యముగాగ నీచెలిపలికెనో।
అకట టహరుని బెండ్లాడంగవగునె॥ శ్రీశివా॥ ౯౬॥
పరీతిదోచెనీకిబుద్ధిజెప్పవే।
పడతిరోసెబుద్ధిబంగారుగాను॥ శ్రీశివా॥ ౯౭॥
కపటబుద్ధినినిన్ను కడుమోసపుచ్చిరి।
యెవ్వరోగాని నే నేమిచెప్పుదున॥ శ్రీశివా॥ ౯౮॥
అయిననాతనిచర్యలరసి చెప్పెదగొన్ని।
కులగోత్రములులేవుగుణహీనుడతడు॥ శ్రీశి॥ ౯౯॥
అట్టివానిని బెండ్లియాడుట కన్నను।
పుస్తెగట్టించుకో బాలతిస్థాణువున శ్రీశి॥ ౧౦౦॥
నగుబాట్లపనియగు నమ్మునామాట।
తగమనీవతనివి దగబెండ్లియాడ॥ శ్రీశివా॥ ౧౦౧॥
నేనును నిక్కము నిర్జితేంద్రియుడను।
అయిననునిను బెండ్లియాడ నెప్పెదను॥ శ్రీశి॥ ౧౦౨॥
స్వాధ్యాయమంతయు సాంగముగానేను।
నధ్యయనముజేసి యలరియుంటినిగ॥ శ్రీశి॥ ౧౦౩॥
బ్రహ్మచారిని లోక పావనుండనుబహు।
ధనముగలవాడనుతరళాయతాక్షి॥ శ్రీశివా॥ ౧౦౪॥
అష్టవిభూతుల ననుభవింపుచునీవు।

కొండవానికొఱకు విపుడెకోరత లేకుండ॥ శ్రీశి॥ ౧౦౫॥
ఇపుడేమి జెప్పెద నీమేనుసీబిరమే।
తపము చాలించునాతఁడు ణీవగుటకును॥ శ్రీశి॥ ౧౦౬॥
అనవిని పార్వతి యతికోపయుక్తయై।
చెలులతో నిట్లని తెలియగాబలికె॥ శ్రీశివా॥ ౧౦౭॥
బ్రహ్మచారియటంచు భావించిభక్తిచే।
బూజజేసితివీని బుద్ధి తెలియకను॥ శ్రీశివా॥ ౧౦౮॥
శివుశంభునీశ్వరు చిన్నయానంచుని।
నిందజేసెనహాహా నీతిదప్పుచును॥ శ్రీశివా॥ ౧౦౯॥
పరగంగజాదిన పరమకామాంధుండు।
వటుడుగాడీతడు మటుమాయధారి॥ శ్రీశి॥ ౧౧౦॥
బోటులెల్ల నుతగు బుద్ధులు చెప్పుచు।
వీనినిచటినుండి వెడలింపవలయు॥ శ్రీశివా॥ ౧౧౧॥
అనిచెప్పిపార్వతి యతిలజ్జితాస్యయై।
యున్నంత చెలులెల్లనొక్కుమ్మడిగను॥ శ్రీ॥ ౧౧౨॥
కోకలుబిగగట్టి కోపంబులలరంగ।
మాయావటునిగదిసి మానినులు వేగ॥ శ్రీశి॥ ౧౧౩॥
వచ్చినవారిగని వటుశిష్యుఁడౌ భృంగి।
పలికెను దానవుకుభయము పెట్టిట్లు॥ శ్రీశివా॥ ౧౧౪॥
ఏమిచేయుదురునీ కెవ్వరుదిక్కిక।

కామినీభూతములు కడుబుట్టదొడగె॥ శ్రీశి॥ ౨౧౫॥
ఎండేనిబోవక నిటకేలవస్తిరి।
యికనుమిమ్మునువిడువ రీమానవతులు॥ శ్రీ॥ ౨౧౬॥
వచ్చియుబొందగా వసియుంచియుండక।
పోకిళ్లుపోనేల పూనిపిలిరిచట॥ శ్రీశివా॥ ౨౧౭॥
సమయసగానాకు చనువెవరుచెప్పేరు।
నేనెక్కడికిబోను నెనరుతోనిపుడు॥ శ్రీ॥ ౨౧౮॥
అటు వగచుచునుండు నాభృంగిగనుగొని।
మనుపింబట్టదగు మొరబెట్టుచుండ॥ శ్రీశి॥ ౨౧౯॥
అనియతివలుడాయ నతిభీతినొందుచు।
అయవారిపుస్తకము లంటవద్దనుచు॥ శ్రీశి॥ ౨౨౦॥
పాదభగ్నంబైన పగిదికుంటుచునడుచు।
భృంగినెగనినగియంగనలనిరి॥ శ్రీశివా॥ ౨౨౧॥
మీయయ్యవారికి మేముపెట్టెడిపాట్లు।
చూడుమటంచును చేడియలుమరియు॥ శ్రీశి॥ ౨౨౨॥
వడికొనివచ్చిన వడిమొల్లవెట్టుచు।
ననువమలుడీమీరునయముగానిపుడు॥ శ్రీశి॥ ౨౨౩॥
అయ్యవారలవద్ద నధ్యయనముజేయ।
నయిదచ్చరముశైననరయరావాయె॥ శ్రీ॥ ౨౨౪॥
అయ్యవారినికూతుటక్కరలేదిక।

ఏమైననాకేమియీయయ్యకిచాట॥శ్రీశివా॥౨౨౫॥
అనిబ్రతిమాలిన యతఁడింతులువిడచి।
బ్రహ్మచారినిగవచ్చిపనిబూనిరపుడు॥శ్రీశివా॥౨౨౬॥
బాపడొకటిమాత్రమే పాటిగట్టెదని।
దెబ్బున మొలత్రాడు దెంచెనొకవనిత॥శ్రీశి॥౨౨౭॥
మాచెలినినునంటె మైలనొందితివని।
తలమీఁదఘటము చేదగనీరునుంచె॥శ్రీశివా॥౨౨౮॥
వినదగునట్లుగా నెవ్వరింతు పెండ్లికని।
సిగబట్టిమున్నంద జేసెనొకచెలియ॥శ్రీ॥౨౨౯॥
పులిభయంబిచ్చుటను పామ్మనిబెదరించి।
పులితోలుపైవేసె పాలతియొకర్తె॥శ్రీశి॥౨౩౦॥
ఈరీతినవమాన మింతులు చేసిన।
సత్యంబులై యొప్పసర్వేశుఁడపుడు॥శ్రీశివా॥౨౩౧॥
గగనాంబరుండును గంగాధరుండును।
వ్యోమకేశుండయి యొనరిదామాటియు॥శ్రీ॥౨౩౨॥
వ్యాఘ్రచర్మంబును వసనముగాదాల్చె।
హరుఁడుప్రత్యక్షమైయుమరెనవ్వుచును॥శ్రీ॥౨౩౩॥
ఆరీతిశంకరుండటులగనిపించంగ।
నతిసంభ్రమంబుతోనకాంతలలరి॥శ్రీశి॥౨౩౪॥
అతివేగమునబల్కి రాగౌరితోనపుడు।

వామదేవుండయ్యె వటువేషధారి॥ శ్రీశివా॥ ౨౩౫॥
అనవిని పార్వతి యతిసంభ్రమముతోడ।
భక్తిచే లజ్జచే ప్రేమచే నలరె॥ శ్రీశివా॥ ౨౩౬॥
కలకలనవ్వుచు కలవాణిసఖికనియె ।
తగుబుద్ధిజెప్పితివిధవునకిపుడనిన॥ శ్రీశివా॥ ౨౩౭॥
నవమాలికనియెను నగికలవాణితో ।
నాశివునకెగ్గేమియతఁడుతాఁజేసె॥ శ్రీశివా॥ ౨౩౮॥
బ్రహ్మచర్యముమాని పరగనీశ్వరునకు ।
వరగృహస్థునిజేయు కరమొప్పగాను॥ శ్రీ॥ ౨౩౯॥
అనవిని పార్వతితన చెలులకు మ్రొక్కెఁ ।
మేలమాడుటకిదివేళయేయనుచు॥ శ్రీశివా॥ ౨౪౦॥
ఆసమయంబున నచటికి శంభుండు ।
వృషభవాహనమెక్కి వేడ్కతోవచ్చి॥ శ్రీ॥ ౨౪౧॥
రమణీమణినిజూచి రమణీయముగబల్కెఁ ।
ప్రేమాభిమానముల్ బెనగొనుచునొప్ప॥ శ్రీ॥ ౨౪౨॥
రావెముద్దులగుమ్మ రమణిరో సిగ్గేల ।
ననునేలుమీవేగనా వెతలుదీర్చి॥ శ్రీశివా॥ ౨౪౩॥
తాళజాలవె నేను తరుణిరో మ్రొక్కెదను ।
వేగకౌగిలియిచ్చి వెలయననుబ్రోవు॥ శ్రీశి॥ ౨౪౪॥
అనిపెక్కుభంగుల నభవుండువేడిన।

లజ్జచే జెలినరసిలలితముగఁ బల్కె॥ శ్రీశివా॥ ౨౪౫॥
తల్లిదండ్రులచాటుదాననటంచును।
చెలియనా మాఱుగా దెలుపంగరాదే॥ శ్రీశి॥ ౨౪౬॥
నను బెండ్లియాడుటకు నగరాజు చెంతకు।
తగువారినంపుటది ధర్మమార్గంబు॥ శ్రీశివా॥ ౨౪౭॥
అనిగౌరిబల్కంగ నదివినిశంభుండు।
నంతహితుండయ్యె నతివిరహమునను॥ శ్రీ॥ ౨౪౮॥
చింత చే కైలాస శిఖరికి నేతెంచి।
ఎంతవింతలుమఱిని చింతింపుచుండె॥ శ్రీశి॥ ౨౪౯॥
అంతటపార్వతి యతివిరహాక్రాంతయై।
తనసకియలనుజూచి తగనిట్టులనియె॥ శ్రీశి॥ ౨౫౦॥
తరుణేందుధరునకు దయవచ్చియున్నదు।
కోరికలనుదీర్చు కొరతలేకుండ॥ శ్రీశివా॥ ౨౫౧॥
అనుచువేసటనొందు నప్పార్వతినిజూచి।
కలవాణినవమాలి కలుసంభ్రమమున॥ శ్రీశి॥ ౨౫౨॥
శిశిరోపచారముల సేదదేరిచి వేగ।
జనిహిమవంతుని గని జెప్పిరంత॥ శ్రీశివా॥ ౨౫౩॥
ఆహిమవంతుండు నామేనకయువిని।
సంతసమొందిరి సరవితోనంత॥ శ్రీశివా॥ ౨౫౪॥
మరియునుదమపుత్రి మంగళోత్సవమును।

సమరూప్పనీశ్వరుడె సర్వరక్షకుడు॥ శ్రీశి॥ ౧౪౪॥
అనుచు సర్వేశ్వరుని నానందమున వారు।
ధ్యానింపుచుండిరి మానసమునందు॥ శ్రీశి॥ ౧౪౬॥
శ్రీశివాశితికంఠ శ్రీపార్వతీశ్వరా॥
శ్రీసుఖంబులనొసగి శీఘ్రమునబ్రోవు॥

శ్రీరామ -

శ్రీరస్తు.

శ్రీశుభం భవతు -

అవిఘ్నమస్తు -

శ్రీసాయిగురవేనమః -

శ్రీ గౌరీవివాహః

తృతీయాశ్వాస ప్రారంభః -

శ్రీశివా శితికంఠ శ్రీపార్వతీశ్వరా।
శ్రీశుభంబులనొసగి శీఘ్రమున బ్రోవు॥
ఈశ్వర ప్రేరణ నింపుతో ఋషులెల్ల।
శివుజూడవచ్చిరి శీఘ్రంబుగను॥ శ్రీశివా॥ ౧॥
ఆసమయమునందు నగజనుదలచుచు।
విరహసంతాపమున వరశంకరుండు। శ్రీశివా॥ ౨॥
కైలాసగిరిచంద్ర కాంతశిలామయ।
వేదిపైభృంగితో వేసనువసియించె॥ శ్రీశివా॥ ౩॥
సప్తమహాఋషులు సరసకు నేతేర।
శంభునలో భృంగి సరసముగననిమా॥ శ్రీశివా॥ ౪॥
ఆవచ్చువారెవ్వరతివృద్ధదేహులు।

ఆరసి సెలవియ్యుడి యతిశీఘ్రమునను ॥ శ్రీశివా ॥ ౫ ॥
అనశంకరుండనియె నావచ్చువారలు ।
సప్తఋషివర్యులు చనుదెంచిరిటకు ॥ శ్రీశివా ॥ ౬ ॥
అనునంతలో ఋషు లతిమోదమునవచ్చి ।
చెలగి యథావిధిగ శివునిదర్శించి ॥ శ్రీశివా ॥ ౭ ॥
ఉచితపీఠములందు నొప్పుగాగూర్చున్న ।
మానులకుశలంబు మానుగానడిగి ॥ శ్రీశివా ॥ ౮ ॥
ప్రాసంగికంబుగా పార్వతీశుం డాడు ।
తనతలంపును దెల్పి తగనిట్టు లనియె ॥ శ్రీశివా ॥ ౯ ॥
ఈకార్యమునకును దిక్కుముగామీరు ।
ఘటకులైసంఘటన గావించవలయు ॥ శ్రీశివా ॥ ౧౦ ॥
ఘనులార మునులార కడువేగమే మీరు ।
హిమవంతుసన్నిధి కేగంగవలయు ॥ శ్రీశివా ॥ ౧౧ ॥
ఫలపుష్పములతోడ బాగుగామీరలు
తగురీతినాతని దర్శింపవలయు ॥ శ్రీశివా ॥ ౧౨ ॥
మరివారి పెద్దలను మానితంబుగగూర్చి ।
మాట్లాడవలయును మహనీయముగను ॥ శ్రీ ॥ ౧౩ ॥
కార్యార్థికిని నేమి గర్వముండమగాన ।
నీయరుంకతితోడ నేగంగవలయు ॥ శ్రీశివా ॥ ౧౪ ॥
ఆర్యనడుగుటకయి యతివలతొద్దకు ।

సతివలనంపుఁజేయరయనుచితంబు। శ్రీశివా॥౧౫॥
వెండిబంగారములు వేవేలరత్నములు।
కొండలుగామము గూరిచెదమనుడు। శ్రీశివా॥౧౬॥
లష్టైశ్వర్యములు నాసతివేయనుచు।
సన్నమీరంపరు నాడంగవలయు॥ శ్రీశివా॥౧౭॥
మీవంటివారే మెంతకూర్పకయున్న।
మీకేలాఘవము మేలుగావినుడి॥ శ్రీశివా॥౧౮॥
తల్లిదండ్రులు లేరు దగుబంధువులు లేరు।
సర్వనిర్వాహకులుసత్యముగమీరె॥ శ్రీశివా॥౧౯॥
కావునమీరలుకడుసంతసముతోడ।
హిమవంతునను మఱి నింపుగాఁజెంది। శ్రీశివా॥౨౦॥
లగ్నకార్యమును లలితముగాజేసి।
పాలన్నమునదని పరగారావలయు॥ శ్రీశివా॥౨౧॥
అనవినియామును లానందభరితులై।
యాజ్ఞనుశైలోని యరిగిరాగిరికి॥ శ్రీశివా॥౨౨॥
అంతనాహిమవంతు డధికహర్షంబుతో।
మునులనెదురొంది నివినగలానరించి। శ్రీశివా॥౨౩॥
సవరత్నసింహాసనములుసమర్పించి।
వారలుప్రియముగావసియించిరంత॥ శ్రీశివా॥౨౪॥
ఆనగనేరయు నతివినయంబుతో।

నమితసత్కారము లమరంగ జేసి॥ శ్రీశివా॥ २६॥
మా భాగ్యవశమున మాగృహంబునకున।
మీరు వేంచేసితిరి మేము ధన్యులము॥ శ్రీశివా॥ २७॥
మీరాక చే మాకు మేలైనశుభములు।
గలుగుట కేమైనగలదె సంశయము॥ శ్రీశివా॥ २८॥
అన మునీశ్వరుల కారాసగాధీశుతో।
మీరన్న మాటల మిథ్యయగు నిలను॥ శ్రీశివా॥ २९॥
మేమును శుభకార్య మేనిశ్చయించుకొని।
వచ్చితిమిప్పుడు వరవాహనమునను॥ శ్రీశివా॥ २८॥
కార్యసంఘటనము గావించవలెమీరు।
మా మాటమన్నించి మహనీయముగను॥ శ్రీశి॥ ३०॥
శ్రీసదాశివునకు శ్రీసర్వమంగళను।
శ్రీకరంబుగనిచ్చి శ్రీనిధివిగమ్ము॥ శ్రీశివా॥ ३१॥
నీపుత్రికకుదగు నెమ్మిమీరగశివుడె।
శివునకునీపుత్రి చెలువొందదగును॥ శ్రీశివా॥ ३२॥
భాగ్యభోగ్యములచే బరిబరిదంపతులయి।
యొడబడగ ప్రేమచే నెలమినుండెదరు॥ శ్రీశి॥ ३३॥
సంశయంబుందక గర్వజ్ఞమూర్తి॥
కన్యాకమర్పణగావించవలయు॥ శ్రీశివా॥ ३४॥
అనిన సంతసమొంది యానగరాజునై।

మీయాజ్ఞ మన్నింతు మేలిమిగ నిపుడు ॥శ్రీశివా॥ ౩౫॥
ఇందుశేఖరునకు నింపుతోఁ జెప్పుద।
నాముద్దుపట్టిని నయము మీరగను ॥శ్రీశివా॥ ౩౬॥
తగినట్టు స్థలమెంచి తగిలీయవలెనని।
పెద్దలవాడిక పేమిఁ జేగలదు ॥శ్రీశివా॥ ౩౭॥
ఇంతకన్నను శుభమేమియు లేదని॥
సంతసముగ బల్కె నెంతలేవనుచు ॥శ్రీశివా॥ ౩౮॥
అంతఃపురంబున కాయరుంధతి చని।
మేనకచేత సమ్మానమును బడసి ॥శ్రీశివా॥ ౩౯॥
అవియె మేనకతోడ నతికౌతుకంబొప్ప।
అహాహా నీభాగ్యమే మరి జెప్పవచ్చు ॥శ్రీశివా॥ ౪౦॥
హాపడసీయల్లుడ నయ్యోపనను చును।
కోనుచునిపుడుండె కొన్మా వినుమమ్మ ॥శ్రీశివా॥ ౪౧॥
ఆయింక ధరునయు నీయిందుముఖికిఁ।
దగవివాహము చేయదగునెంచి చూడ ॥శ్రీశివా॥ ౪౨॥
ఈసంపతుల పెండ్లి యెల్లలోకములకు।
నానందకరమగుచు నలరి శోభిల్లు ॥శ్రీశివా॥ ౪౩॥
అననరుంధతితోడ ననియె నమ్మేనక।
యతివినయంబున నతిహర్షమునను ॥శ్రీశి॥ ౪౪॥
సర్వసుఖంబులు సర్వసంపదలును।

మీదీవనలగావె మేలుగా గలుగ॥ శ్రీశివా॥ ౨౫॥
పరమపతివ్రతావరశిఖామణులైన।
మితలంపెన్నడు మిథ్యగాదిరయ॥ శ్రీశివా॥ ౨౬॥
ఆసమయంబున నమ్మేనకాత్మజయు।
నటవిలాసముమీర నచటకేతెంచి॥ శ్రీశివా॥ ౨౭॥
నతిసొంపరించిన నతిమోదముప్పొంగ।
నాయకుండతిసతికి నాశీర్వదించె॥ శ్రీశివా॥ ౨౮॥
అంకముపైసతి నంగారవంబున।
నందిమేలంబొప్పనమజూచి యనియె॥ శ్రీశి॥ ౨౯॥
నాముద్దుతల్లినిను నయముతోనడుగెద।
నిప్పుడేనమ్మకము నింపుగాజెపుము॥ శ్రీశివా॥ ౩౦॥
నీనాథుతోగూడి నీవెందుసమయమున।
నవుడువచ్చినననున్నెనరసిరానీయవా॥ శ్రీశివా॥ ౩౧॥
అనవిని లజ్జచే నాననంబునువంచి।
మేతలుపక్షులకు మేపించుననుచు॥ శ్రీశివా॥ ౩౨॥
అనిదిష్టనను జనునాబాలచేపట్టి।
రావమ్మపిగేల రమణిగోనిడు॥ శ్రీశివా॥ ౩౩॥
కౌగలించొకమారు కరమొప్పనాకిచ్చి।
జనుమనరాకున్న జననితాజూచి॥ శ్రీశివా॥ ౩౪॥
కనుబొమనదలించి తనయతోనిట్లనె

పెద్దలాజ్ఞనునీవు పేర్మి జేసినాము॥శ్రీశివా॥౫౫॥
వచ్చికౌఁగిలియిచ్చి వరభక్తి నుండుమీ।
యనునంతహిమవంతుడచటికే తెంచి॥శ్రీశి॥౫౬॥
మంతనంబునదన మానినితో జెప్పె।
కళ్యాణవార్తను గడుమోదమునను॥శ్రీశివా॥౫౭॥
వినిసంతసంబొందియనియె హిమవంతుతో।
పరమేశుతో మనము సరితూగుటెటుల॥శ్రీశి॥౫౮॥
కళ్యాణమేరీతి గావించువారము।
హరునికళ్యాణంబు హరియెచా జేయు॥శ్రీశి॥౫౯॥
భక్తవాత్సల్యమున పద్మాక్షుడరుదెంచి।
యీమహోత్సవమును నింపలరజేయు॥శ్రీ॥౬౦॥
యనినిశ్చితాత్ములై యామునులతోననిరి।
యిచ్చటనె యీపెండ్లి యింపుగానగును॥శ్రీశి॥౬౧॥
పెండ్లి కొడుకునుమీరు ప్రియముగా వేగము।
తరలించుకొనిరండు తగువేడ్కమీర॥శ్రీశి॥౬౨॥
యనివీడుకొల్పిన నామునులరుదెంచి।
హర్షమున శుభవార్త హరునితో జెప్ప॥శ్రీశి॥౬౩॥
అతిముదమొందుచు నభవుండు కైలాస।
పట్టణాలంకృతిని బాగుగను జేసి॥శ్రీశివా॥౬౪॥
బ్రహ్మాదులనుబిల్వ బంపించియనియెను।

శ్రీహరినేపగిది శ్రీపుత్రుఁగ బిల్వ॥శ్రీశివా॥౧౫॥
సనకాదులకుగాని శక్యమేయటకేగ।
ననవారలే తెంచి హరువాజ్ఞజెంది॥శ్రీశివా॥౧౬॥
స్వర్లోకమూదిగాసప్తలోకములను।
దాటివైకుంఠమును డగ్గనలేక॥శ్రీశివా॥౧౭॥
శ్రీహరిపదములు చిత్తములందుంచి।
భక్తిచేబహుభంగిస్తుతులు చేయ॥శ్రీశివా॥౧౮॥
శ్రీహరికృపచేత శ్రీకరంబైనట్టి।
వైకుంఠపురమును వారుగాంచిరంత॥శ్రీశివా॥౧౯॥
భాగవతోత్తముల బాగుగాదర్శించి।
నతులొనరింపుచు నయముతోనపుడు॥శ్రీశి॥౨౦॥
అతిశోభతోనున్న యారత్నసోపాన।
మార్గమునను జన మరియునచ్చటను॥శ్రీశివా॥౨౧॥
అతివిశాలంబైన యత్యున్నతంబైన।
స్థలమొకటిగానవట లలితమైయున్న॥శ్రీశివా॥౨౨॥
సింహాసనమునందు శ్రీవిష్ణుదేవుండు।
తనపత్నులనుగూడి తనరియుండగను॥శ్రీశివా॥౨౩॥
వారలుశ్రీహరిని వరభక్తిదర్శించి।
సాష్టాంగదండములు సరగుననుజేసి॥శ్రీశి॥౨౪॥
కరములుజోడించి కడువేడ్కనుతిజేయ।

నశ్యాదరంబున నచ్యుతుడుపలికె॥శ్రీశివా॥ ౭౫॥
మునులారమీవచ్చు పని మేమెరుంగుదుము।
పార్వతినిబెండ్లాడ పరమేశ్వరుండు॥శ్రీశి॥ ౭౬॥
తగనూహజేసిమిము దానంపెమఋబిల్వ।
పార్వతి పెండ్లికి బరగవచ్చెదము॥శ్రీశివా॥ ౭౭॥
గౌరియందునుమాకు కదుదయగావున।
హిమవంతుపక్షమున నేతెంతుపినుడి॥శ్రీశివా॥ ౭౮॥
ఏపక్షమైనను నేమియొక్కటిగాదె।
మీరుబ్రిహ్మాదులును మేలుగాజను॥శ్రీశివా॥ ౭౯॥
కైలాసగిరికేగి కదువేడ్కనుందుడని।
కమలదళాక్షుండు కరుణతోబల్కె॥శ్రీశి॥౮౦॥
అనవిని యామౌనులానందమగ్నులై।
శ్రీనాధునకు మ్రొక్కిసెలవుగైకొనుచు॥శ్రీశి॥౮౧॥
కైలాసనగరికి కదువేగమునజని।
శివునిసందర్శించి చెప్పిరంతయును॥శ్రీశివా॥౮౨॥
అంతశ్రీశంకరుండతితోషయుక్తుడై।
బ్రహ్మేంద్రమునులనుబహుసత్కరించి॥శ్రీశి॥౮౩॥
సంతుష్టులంజేసి సరవితోనప్పుడు।
తనకునేర్పరియైనధనదునీక్షించి॥శ్రీశివా॥౮౪॥
తన యభీష్టసిద్ధిదగనాయెననుచును।

నలరుచుముచ్చటలాడుచునపుడు। శ్రీశివా॥౮౫॥
సూటిగానేకమంది సుముహూర్త దినమున।
భేరికాదిధ్వనులు భోరుమోయఁగ। శ్రీశివా॥౮౬॥
వీణాదరవములు వేవేలు చెలఁగఁగ।
రంభాదినాట్యములరమిరి మించి వెలయ। శ్రీశి॥౮౭॥
వందిమాగధులు కైవారంబులును సేయ।
వరవసిష్ఠాదులు నరయదీవించ॥ శ్రీశివా॥౮౮॥
పరిణయోత్సవమునకు పరమేశ్వరుండును।
హిమనగంబునకేగు సమయంబునపుడు॥ శ్రీ॥౮౯॥
మెరుగులతలకన్న మేలైనపటుజటా।
పటలంబుబల్ జరీపాగలైయొయలరె। శ్రీశివా॥౯౦॥
చెలువైనకళలచే వెలకొన్న నెలమాన।
వజ్రపుసరిఫేషు వగనుదగియుండె॥ శ్రీశివా॥౯౧॥
భాసిల్లు సిగతీసు వాసిగానున్నట్టి।
మిన్నేరు పూదండ మేలిమిగదనరె॥ శ్రీశివా॥౯౨॥
మిసిమిచే మెయినొప్పు భసితంబులే బూత।
రంగైనసన్నంపు టంగిమైమెరసె॥ శ్రీశివా॥౯౩॥
భూషణములైయున్న భోగిఫణిరబులు।
తాళీలై మెమింబతళుకొత్తియుండె॥ శ్రీశివా॥౯౪॥
పులితోలుపైవన్నె బలుశాలువైయుండె।

ననలనేత్రముకుంక మలరుచుక్కవ్యే॥ శ్రీశి॥ ౯౫॥
ఈరీతిగానుశివు డింపొందిపెండ్లికి।
వృషతురంగమునెక్కి వెడలెదానపుడు॥ శ్రీ॥ ౯౬॥
హరుతువచ్చెడివార్త యాహిమవంతుండు।
విని మేరుమందరులకసమె నిట్లనుచు॥ శ్రీశివా॥ ౯౭
తామతసాక్షుండు దగరాకయున్నను।
పరిణయమోదంబుపరగనెట్లవునో॥ శ్రీశివా॥ ౯౮
అనిభావమునదల్చ నావిష్ణుదేవుడు।
కరుణారసంబొప్పనరుగు సమయమున॥ శ్రీ॥ ౯౯॥
శ్రీభూమినీళలు చెలువొంద వెంటను।
వచ్చెదమనుచును నుచ్చటించగను॥ శ్రీశివా॥ ౧౦౦॥
రంపెలదనుచును రాజీవనేత్రుండు।
రమణులతోబలెర రహిమించగాను॥ శ్రీశి॥ ౧౦౧॥
అసిననవ్వసితలు నామ్లానవదనలై।
యతిచింతనొందుచునపుడిష్టులనిరి॥ శ్రీశివా॥ ౧౦౨॥
మిన్నెడబాయుచు మేమింటివారౌనపుడు।
మమువిడనాడుటయు మాధవాతగునా॥ శ్రీ॥ ౧౦౩॥
అనవినియచ్యుతం డతిమోదమొందుచు।
నతివలనలరించి యలుకదీర్చపుడు॥ శ్రీశివా॥ ౧౦౪॥
శ్రీలక్ష్మివక్షమున చెలువుగామెరయంగ।

నుభయపార్శ్వములందునురుతరంబుగను ॥౧౦౫॥
శ్రీభూమినీళలు చెలిమిమీఱచునుండ ।
గరుడునిపైనెక్కి యరిగెహిమగిరికి॥ శ్రీశి ॥౧౦౬॥
అప్పుడుహిమవంతు డతిభక్తియుక్తుడై ।
సాష్టాంగముగమ్రొక్కి సవినయంబుగను ॥ శ్రీ ॥౧౦౭॥
కరములుజోడించి కడువేడ్కతోననియె ।
నేనెంతవాడను నినుబూజసేయ ॥ శ్రీశివా ॥౧౦౮॥
అనుచుయథావిధి నచ్యుతుబూజించి ।
నవరత్నసింహాసనముసమర్పించె ॥ శ్రీశివా ॥౧౦౯॥
అందునధిష్ఠించి యాహరియుండంగ ।
దాసునుదనభార్య తగుపూజచేసి ॥ శ్రీశివా ॥౧౧౦॥
తనయచేమ్రొక్కించి వినయంబుగాననియె ।
నీబిడ్డగాజూడు నిఖిలేశయనిన ॥ శ్రీశివా ॥౧౧౧॥
బాలనుదీవించి చాలసంతోషమున ।
ననియెనప్పుడుహరియగరాజుతోడ ॥ శ్రీశి ॥౧౧౨॥
గంగవాపిని గౌరిగారాపుబిడ్డయె ।
అయినసోదరివలె నమరంగజూతు ॥ శ్రీశివా ॥౧౧౩॥
అనియానతిచ్చుచు నానందమొందించి ।
యందరినిజయచేత నలరివీక్షించె ॥ శ్రీశివా ॥౧౧౪॥
అంతనప్పుడుజనులద్భుతమొందుచు ।

నలినాక్షుసేవించినయ మెప్పవసరి॥ శ్రీశివా॥ ౧౧౫॥
హిమవంతుభాగ్యంబు నేమనవచ్చును।
బ్రహ్మాదులకుగాన బడసిహారివచ్చె॥ శ్రీశి॥ ౧౧౬॥
ఈవారిరాకచే నింపుమీరగగౌరి।
కళ్యాణమిలలోనఘనతజెన్నొందు॥ శ్రీశి॥ ౧౧౭॥
అనినుతియింపుచు నాజనులందరు।
గనులకువుదీర కమలాక్షుగనిరి శ్రీశివా॥ ౧౧౮॥
శ్రీపునితనుకాంతి చెన్నొందిహిమగిరి।
యింద్రనీలచ్ఛాయ సౌందర్యమైదనరె॥ శ్రీశి॥ ౧౧౯॥
అంతహిమవంతుండు నతిసంతసంబున।
పన్నీరుధారలను బరగజల్లించె॥ శ్రీశివా॥ ౧౨౦॥
ముత్యాలముగ్గులను ముద్దుగాబెట్టించి।
మణిదీపజాలములు మరియునుంపించి॥ శ్రీశి॥ ౧౨౧॥
కళ్యాణకేతువులు ఘనముగాస్థాపించి॥
వివిధచిత్రములను వెలయవ్రాయించి॥ శ్రీశి॥ ౧౨౨॥
ఈకీర్తిసౌధముల నెలమిశృంగారించి।
మంగళోత్సవమును మదిగోరియుండె॥ శ్రీ॥ ౧౨౩॥
అంతటశంకరుండతి వైభవముతోడ।
హిమగిరివరికిననే తెంచియచట॥ శ్రీశివా॥ ౧౨౪॥
ఉద్యానవనమందునుత్సాహముగనుండి।

భూసురలనిర్ద్ధరను బొంకుగాబంప॥శ్రీశి॥౧౨౫॥
వారుసంతోషమునవచ్చియోనగరాజ।
మాయుపవసనమంను మేలుగానిపుడు॥శ్రీశి॥౧౨౬॥
పెండ్లికొడుకును గూడి పెండ్లివారలువచ్చి।
దిగిమస్సుబనిచిరితేజరిల్లగను।శ్రీశివా॥౧౨౭॥
అనిశుభవార్తనునాయిద్దరును జెప్ప।
నానగపతివారి నతిసత్కరించి॥శ్రీశివా॥౨౨౮॥
మేరుమందరవింధ్య చారుమలయప్రిముఖ।
బంధుమిత్రులతోడ బంధురుండగుచు॥శ్రీశి॥౧౨౯॥
ముందుగానిష్ణుని మోదముగనుంచి।
జయజయాదులు జయజయయనంగ॥శ్రీశి॥౧౩౦॥
వేత్రములంబూని వెలయమైనాకుండు।
కోలాహలుందును గూడివేడుకతో॥శ్రీశి॥౧౩౧॥
ఉభయపార్శ్వంబులనుండిబరాబగల్।
సేయగానియమించెశ్రీకరంబుగను॥శ్రీశివా॥౧౩౨
సుందరములైనట్టి యందలంబులతోను।
శ్రీభూమినీశులును జెలువొప్పగాను।శ్రీశివా॥౧౩౩
మేనకమొదలైన మెలతలనందరను।
వచ్చునట్లొనరించెవరతోషమునను॥శ్రీశి॥౧౩౪॥
రథగజాశ్వపదాతి రాజితచతురంగ।

బలములుసలుగడల భాసిల్లుచుండ॥శ్రీశివా॥౧౩౫॥
వారాంగనలన్నృత్యవైభవంబలరంగ।
భేరికాహళములు భోరుకొనిమ్రోయ॥శ్రీశి॥౧౩౬॥
వీణాదివాద్యములు వీనులపించగా।
గంధర్వగానముల్ ఘనముగామెరయ॥శ్రీశి॥౧౩౭॥
భూసురులదీవనల్ భూరిసంఖ్యగనొప్ప।
వందిమాగధులకైవారముల్ చెలగ॥శ్రీశివా॥౧౩౮॥
ఈరీతిహిమవంతుడీశుని విడిదికి।
వచ్చెనత్యుత్సవ వైభవంబలర।శ్రీశివా॥౧౩౯॥
అంతసాయంసమయమప్పటనునగనేత।
చంద్రదీపంబులును సాంద్రమైదనర॥శ్రీశి॥౧౪౦॥
కప్పురపువిటీలు కడుతేజవలరగ।
మహతాబువెలుగులుమరియులాయీలు॥శ్రీ॥౧౪౧
వెన్నెలకాంతివలె వెలకెక్కయుండంగ।
నక్షత్రతారలునునాగతారాలు।శ్రీశివా॥౧౪౨॥
కొమ్ములువేనూరు కోట్లు చిచ్చుబుడ్డు।
మహనీయమైనట్టిమరియగాధీలు॥శ్రీశివా॥౧౪౩॥
చాంపేయబాణముల్ చామంతిబాణముల్।
వెన్నముద్దలుమరియువింతబాణములు॥శ్రీశి॥౧౪౪
అంతరిక్షంబున నధికప్రకాశమున।

నలగుమ వెలుగొంకు నాసమయమందు॥ శ్రీశి॥ ౧౪౫॥
రంభాదినాట్యముల్ రమణీయమై వెలయ।
నుభయపక్షమువారు నొప్పగానపుడు॥ శ్రీశి॥ ౧౪౬॥
అభివందనాలింగ నాదిసత్కారములు।
నన్యోన్యమొనరించి యతిమోదమలర॥ శ్రీశి॥ ౧౪౭॥
పన్నీరు మొదలైన పరిమళద్రవ్యముల్।
జల్లులాడుచు మనసులుల్లాసముగను॥ శ్రీశి॥ ౧౪౮॥
కప్పురపువిడియముల్ కస్తూరిదామముల్।
చందనపత్తులపు సమితిజెన్నొంద॥ శ్రీశివా॥ ౧౪౯॥
దివ్యాంబరంబులు దేజరిల్లగనంత।
సర్వవైభవములు సరసజెన్నొంద॥ శ్రీశివా॥ ౧౫౦॥
పెండ్లికొడుకును ముం. పేర్మితోసిదుకొని।
శ్రీవిష్ణుసాజ్ఞచే జెలువుమీరగను॥ శ్రీశివా॥ ౧౫౧॥
పిడిదిలోపలనుంచి కడుమోదమొప్పగ।
వెడలెనత్యుత్సవ విభవములరంగ॥ శ్రీశివా॥ ౧౫౨॥
అంతటమాధవుండలజయంతవసంత।
నలకూబరాదులను నాణెముగమరియు॥ శ్రీశి॥ ౧౫౩॥
ఇంద్రచంద్రాదుల నింపొందుమైనాక।
కోలాహలాదులను కొమరొప్పగాను॥ శ్రీశి॥ ౧౫౪॥
అంతగంధర్వుల నంతరాంతరముల।

సమరియుండగజేసియు శుభంబులర। శ్రీశివా॥౧౫౫॥
స్వర్గవేశ్యలనృత్య సౌరభ్యములజూడ।
నియమనంబొనరించినయా మొప్పగాను। శ్రీశి॥౧౫౬॥
అఖిలజనావళి యానందభరితులై।
యిత్యద్భుతమునొందిరాయుత్సవమున। శ్రీ॥౧౫౭॥
పరమేష్ఠి హేమాద్రి వరవసిష్ఠ మునీంద్ర।
సనకసనందన కణ్వాది ముఖ్య॥ శ్రీశివా॥౧౫౮॥
ఋషులతోనల్లనవృషభధ్వజునితోడ।
నగరాజపురమందు దగబ్రవేశించ॥ శ్రీశివా॥౧౫౯॥
పురసుందరీజనులు పొల్పొందమాకిక।
కుసుమాక్షతములను కోమదొప్పజల్ల॥ శ్రీశివా॥౧౬౦॥
మంగళహారతులు మానినులుబట్టంగ।
పెండ్లికుమారునిప్రియముతోనపుడు॥ శ్రీశి॥౧౬౧॥
దక్షిణపాదంబు దగనుంచునట్లుగా।
ముందుగాదాటించి మోదమలరంగ॥ శ్రీశివా॥౧౬౨॥
అంతఃపురంబున కతిసంతసముమీర।
నగ్రిప్రవేశించి రతివినోదమున॥ శ్రీశివా॥౧౬౩॥
మరకతతోరణ మహనీయమైయొప్పి।
ముత్యములజాలల్లు మద్దులొలుకంగ॥ శ్రీశి॥౧౬౪॥
స్వర్ణవితానము ల్చకలైయొప్పార।

పెండ్లిముత్తైదులతోను బేర్మిగానున్న॥ శ్రీశి॥౧౬౫॥
మంగళదేవిక మంజులముగానున్న।
సుందరకళ్యాణమందిరమునందు॥ శ్రీశివా॥౧౬౬॥
చిత్రాంకములైనట్టి చిత్రకంబళములు।
చెన్నొందమనచ్చోట శ్రీమాయుడు॥ శ్రీశి॥౧౬౭॥
సింహాసనమునందు జెలువొప్ప గూర్చుండి।
తగుజనంబుల నెల్లదగుపోలనుంచి॥ శ్రీశివా॥౧౬౮॥
వాచరంగీలమునయందు మంగళధ్వనుల।
నానంద మొందించె నఖిలలోకులను॥ శ్రీ॥౧౬౯॥
ఆసమయంబున నతిసుందరాంగియగు।
నమరాంగనయొకర్తె యతివేడుకలర॥ శ్రీశి॥౧౭౦॥
పెండ్లికుమారునకు ప్రేమతోదలయంటె।
కరకంకణంబులు ఘల్లుమనిమ్రోయ॥ శ్రీశి॥౧౭౧॥
కొందరమరాంగనలు కూర్మి శ్రీశివునకు।
గంధామలకముంచి కడువేడుకలర॥ శ్రీశివా॥౧౭౨॥
మంగళస్నానముప్పొంగుచును జేయించి।
శ్రీషాంబరములను జెలువొప్పనిచ్చి॥ శ్రీ॥౧౭౩॥
దివ్యభూషణముల దేజరిల్లగజేసి।
శోభనతిలకమును సొంపుగానుంచి॥ శ్రీశివా॥౧౭౪॥
కజ్జలంబును గనుల కమనీయముగదీర్చి।

శ్రీకరంబుగ జెలులు శ్రీగౌరి జేరి॥ శ్రీశివా. ౧౭౫॥
సంపెగ తైలమున సఖియొక తెతలయంటె।
జలజలోచనయొక తె జలకమాడించె॥ శ్రీశి॥ ౧౭౬॥
తడియొత్తెనొక తె పుత్తడిబొమ్మకంపుచే।
చీనాంబరమునిచ్చె చెలియయొక్క ర్తె॥ శ్రీ॥ ౧౭౭॥
మణిభూషలుదగిచ్చె మానినీమణియొక తె।
సుందరతిలకమిడె సుదతియొక్క ర్తె॥ శ్రీశి॥ ౧౭౮॥
పూవులుముడిచెను పూబోడికొక ర్తె।
శివుచెంతజేర్చెను శ్రీగౌరినొక తె॥ శ్రీశివా॥ ౧౭౯॥
దేవదుందుభులపుడు దివ్యముగమ్రోగె।
అప్సరస్త్రీలాడి రతిరమ్యముగను॥ శ్రీశివా॥ ౧౮౦॥
గంధర్వకిన్నరులు ఘనముగబాడిరి।
కుసుమవృష్టిని సురలుకురిపించిరపుడు॥ శ్రీశి॥ ౧౮౧
సర్వజనంబులు సంతోషభరితులై।
యద్భుతమగ్నులై యపుడుండిరంత ॥ శ్రీశి॥ ౧౮౨
అచ్యుతునాజ్ఞచే నజుడుపురోహితుం।
డగుచుబ్రహ్మాసనమందుగూర్చుండె॥ శ్రీశివా॥ ౧౮౩॥
సర్వదేవతలును సనకాదియోగులు।
సప్తర్షిముఖ్యులు సకలమునివరులు॥ శ్రీశివా॥ ౧౮౪॥
పరగనరుంధతీ ప్రముఖపతివ్రతలు।

కనులపండుగగాగ గనుగొనుచునుండ॥శ్రీశి॥౧౭౫
అంకురార్పణ విధనలరుచ గావించి।
ఫలదానములు బ్రాహ్మణుల కిప్పించి॥శ్రీశి॥౧౭౬॥
వేదోక్తమార్గంబు విధయొప్పుచుండగ।
తెరవైచె నవ్వధూవరుల మధ్యమున॥శ్రీశివా॥౧౭౭
లగ్నాష్టకంబులు లక్షితముగ భూసురులు।
చదివిరిట్లనుచును సరవితోనపుడు॥శ్రీశివా॥౧౭౮
వధూవరాభ్యాంవరదా భవంతనుచు।
కుర్వంతు మంగళం సర్వదాయనుచు॥శ్రీ,శి॥౧౭౯
పఠియించు చుండంగ పరమ సంతోషమున।
తెరదీంచె మైత్రీవరకౌతుకమున॥శ్రీశి॥౧౮౦॥
ఆసమయంబున సభవునకంబికను।
తెరయెత్తె సంతోషశరధి పొంగొంద॥శ్రీశి॥౧౮౧
మంగళధ్వనులెల్ల మహనీయముగ మ్రోయ॥
హిమవంతుడపుడు దనయింతియును దాను శ్రీ॥౧౮౨
గౌరిచేలక్ష్మికి గడుపూజ చేయించి।
సంతుష్టులగుచును సలలితంబుగను॥శ్రీశి॥౧౮౩॥
తగులజ్జచేతను దలవంచుకొనియున్న।
తనయను దక్షుండు గనుచుకొనుచు॥శ్రీ॥౧౮౪॥
పసిడిపళ్లెమునందు పసుపటిపదములు।

కడిగిదంపతులపుడు కడుమోద మొప్ప॥శ్రీ॥౧౯౫॥
సాలంకృతంబుగా సకలవిభవంబుగా।
కన్యకనునర్పించె కర మొప్పగాను॥శ్రీశివా॥౧౯౬॥
పరమసంతోషమున పాణిగ్రహణంబు।
శ్రీశివుడు చేసెను తెలువొప్ప గాను॥శ్రీశి॥౧౯౭॥
అంతగుడజీరకము నంచికశిరములపై।
ముంచిసప్తపదంబు లెంచివొప్పించె॥శ్రీ॥౧౯౮॥
బాలేందుధరమూర్తి పార్వతికంఠమున।
మంగళసూత్రమును మహితముగగట్టె।శ్రీ॥౧౯౯
ముత్యములతలబ్రాలు ముదితయీశునిపైని।
యీశుండుముదితపైనింపుదొరకగను॥శ్రీశివా॥౨౦౦॥
ఒకరిపయినొకరును నొప్పుగాబోయుచు।
నున్నంతనానంద మొందిరందరును॥శ్రీశివా॥౨౦౧॥
అపుడు పేరంటాండ్రు హర్షముల్పొంగ।
చేమిరానటుబాడిరి పెండ్లి పాటలను॥శ్రీశివా॥౨౦౨

ఆనందభైరవి. ఏకతాళము.

శ్రీలక్ష్మిదేవిని శ్రీహరినిబోలి। యీదంపతులు యెపుడు నింపొందవలయు। పుష్పమునుసౌరభము బొందినయటులు। యివ్వధూవరు లెపుడు నెనయంగవలయు॥ చిన్నిమాగౌరమ్మ చెన్నైనచూపు। వ

కపద్మమాలలై వరలుహారునకును। జైవ్నారుపు
ష్పములు చేరెత్తినట్లు। కన్నెగాపార్వతి కాపుర
ము వెలయు॥ కొడుకులకోటవయి కొమరొందవల
యు। కడువేడుకలతోను కడుపుచల్లగను ॥౨౦౩॥

రేవగుప్తి - ఆదితాళము.

శోభనమేయీశునకు। శోభనమేగౌరికిని। శోభన
మేరజతాద్రి శుభనిలయశంభునకు। శోభనమే॥ ర
త్నాలహారతులు। రమణులుమీరియరమ్మా। శర్వాన
కు శాంకరికి। సర్వశుభంబులునొప్ప॥ శోభనమే॥
కర్పూరహారతులు। కడు వేడుకలలర। కాంతలుమీ
రియరమ్మా। కాంచనపాత్రిలనునిది॥ శోభన॥ ౨౦౪

మంగళగౌరీరాగము ఏకతాళము.

మంగళముశంభునకు। మంగళము పార్వతికి।మంగ
ళముజగదేకు। మాన్యులకును। మంగళమునృపరా
జ। మానితతురంగునకు। మంగళముమాసర్వ। మం
గళకును ॥జయమంగళం నిత్య శుభమంగళమ్॥
గౌరీవిలసితకేళి। కలితదృగ్వాళి। విహారకరమౌళి।
నీకునివ్వాళి॥ నివ్వాళిదిగొగైకొమ్మ। నీకిచ్చేదము
గారమ్మ। శ్రీశివునికుడుములకుమ్మ। చిన్నిబంగారు
బొమ్మ॥నివ్వాళి॥ శ్రీవిష్ణువక్షమున। జెలువొంతు

శ్రీదేవి। భావజునితల్లిస। ద్భావవల్లీ। శ్రీయునై
దువతనము। సేమమాయావ్యమును। తనగౌరిదే
వినిదయచేసెను॥ జయమంగళం॥ ౧౦౫॥

అంతటనాభృంగి యంగనవైఖరిని।
కొప్పునుసవరించిగొబ్బననువచ్చి ॥శ్రీశివా॥ ౧౦౬
పార్వతిదగ్గరకేగి ప్రణుతులనవ్వించి।
యనియెనిట్లను దునా యంబికనుజూచి ॥శ్రీశి॥ ౧౦౭॥
ఇంతదలచినదాన వేలనా బెదరింపు।
మాటలకుజంకెదవుమానినిరోచివు॥శ్రీశివా॥ ౧౦౮
తుంపేళ్ళబెదరునే పొందుగాతాటాకు।
చప్పుళ్ళ కెంచైన జగతిలోపలను ॥శ్రీశివా॥ ౧౦౯॥
మీరిద్దరొకరైన మేలుగానాకైని।
దయదప్పవద్దనితగగౌరియుంటె ॥శ్రీశివా॥ ౧౧౦॥
అటులనాపైదయ నరయనుంచదొలేక।
చీకాకుచేస్తినవికాక జెందెదవో ॥శ్రీశివా॥ ౧౧౧॥
అటులైనజెవుముసే నెటకైనసేగద।
ననగౌరిదలవంచియతిలజ్జనుండె॥శ్రీశివా॥ ౧౧౨॥
అంతటకలవాణి యాభృంగితోననియె।
లజ్జచేనిటులుండెలలితాంగియిపుడు॥శ్రీశివా॥ ౧౧౩॥
కళ్యాణకాలంబు గానగోపమువలదు।

నిలునిలుమనెఖ్యంగియలరుచునుబ్బి॥ శ్రీశివా॥ ౨౧౪
నాపని బాగాయె నయముగానను చును।
వేశ్యాజనంబులను వెక్కిరింపుమను॥ శ్రీశివా॥ ౨౧౫
పరపరివిధములపరిజలనవ్వింపుచు।
ప్రకృతచేష్టలు వెస జేయుచుండె॥ శ్రీశివా॥ ౨౧౬॥
అంతనాహూమవంతు డఖిలసురభూసురుల।
నతివేడ్క నలరించి యతివినయ మొప్ప॥ శ్రీశి॥ ౨౧౭॥
చందనతాంబూల సకలపరిమళవస్తు।
సంభారసమితిచే సంతుష్టిపరచె॥ శ్రీశివా॥ ౨౧౮॥
వామదేవుడుతన వామభాగమునందు।
వామలోచనయుండ వరనియమ మొప్ప॥ శ్రీ॥ ౨౧౯
విధ్యుక్తముగ హోమవిధిని గావింపుచు।
దంపతులశోభనవరారిరప్పుడు॥ శ్రీశివా॥ ౨౨౦॥
పరమేష్టి చేయించె వరలాజహోమంబు।
మైనాకుడింపొందమహానీయముగను॥ శ్రీశి॥ ౨౨౧
అంత స్థాలీపాక మతిశుభంబుగ జేసి।
కులదేవతనునిల్పి కూర్మితో నప్పుడు॥ శ్రీశి॥ ౨౨౨॥
ఆపైనరుంధతి నతివేడ్క జూపించె।
హిమవంతుడంతటహితముదీపింప॥ శ్రీశివా॥ ౨౨౩।
బ్రహ్మాదిసురలకు బ్రాహ్మణశ్రేణికి।

నఖిలజనాళికి నతిశయంబుగను ॥శ్రీశివా॥ ౨౨౪॥
కన్నాని సేతులు కాలువలై పార।
చాయపప్పులు మంచి శాల్యన్నములును॥శ్రీశి॥ ౨౨౫॥
కాయకూరలు చాల్లు కలగాయిపులుసులు।
నూరగాయలు రుచులూరు పచ్చడులు॥ శ్రీశివా॥ ౨౨౬
బూరెలుకకరాల్ పూతల్లులాడూలు।
బరిఫీజిలాబీలు పరగనరిశలును ॥శ్రీశివా॥ ౨౨౭॥
పేన్నప్పములు మరియువివిధభక్ష్యంబులు।
పాయసములుపంస్లుపానకంబులును ॥శ్రీశి॥ ౨౨౮॥
వరుగులప్పడములు వడియమూర్తిమ్మనాల్।
మీగడపెరుగుపాల్ మిసిమిజున్నులును॥శ్రీశి॥ ౨౨౯
అపరంజిపళ్లెములందు వడ్డించ।
నందరును భుజియించి రానందమొంద॥శ్రీశి॥ ౨౩౦॥
ఆపయినగనేత యతివినోదముతోడ।
తాంబూలమత్తరుపుదగచందనంబు ॥శ్రీశి॥ ౨౩౧
కర్పూరహారముల్ ఘనతసమర్పించ।
సంతసమొందుచు నరసముగవారు॥శ్రీశి॥ ౨౩౨॥
సౌధాంతరములందు సరవితోనుండిరి।
మహాదుత్సవంబునమహనీయముగను॥శ్రీశి॥ ౨౩౩॥
కాంతలంతటిలోన కడుమంగళంబొప్ప।

కంకదేవ్విగరత్న కాంతపాత్రముల॥ శ్రీశి॥ ౨౩౪
బాగ్రికెన్నఁజేసిరి బలువైభవముమీర।
నాశీర్వదించిరయ్యెజుడుభూసురులు। శ్రీశివా॥ ౨౩౫
దొంగవేలిమిచేత దొంగిలిశర్వుండు।
లలనామణిసరస లలితహృదయంబు॥ శ్రీశి॥ ౨౩౬॥
ముల్లోకములవారు మోదసంభరితులై।
భోజనాదియథేష్ట భోగములనలరి। శ్రీశివా॥ ౨౩౭॥
బహుమానములు చెంది భాసిల్లుచుండిరి।
సకలసుఖస్థితి సంపూర్ణులగుచు॥ శ్రీశివా॥ ౨౩౮॥
అంతనమరాంగనలాదంపతులకపుడు।
జాథరానలుగులు జానుగానుంచి॥ శ్రీశివా॥ ౨౩౯॥
మగువపేర్మగనిని మగనిపేర్మగువను।
దగజెప్పఁజెమచును దలుపులమవేసి॥ శ్రీశివా॥ ౨౪౦॥
పరిహాసవాక్యముల పాటలపాడుచు।
మహోత్సాహమునమండి రొప్పుమీరుచును॥ శ్రీశి॥ ౨౪౧
అయిదవదినమందు నలశేషహోమంబు।
సలిపినాకబలికి సమకట్టిరంత॥ శ్రీశివా॥ ౨౪౨॥
అప్పుడుకొందరు కప్పురగంధులు।
మాక్షినిటుబాడిరి కౌటమ్మలపాట॥ శ్రీశివా॥ ౨౪౩॥

తోడిరాగము ఆదితాళము.

ఇంతిరావె చామంతి। బంతిరావె రత్నాల। దొంతిరావె మన్మథుని। దంతిరావె॥౧॥ కన్నెరావె చిన్నె పొన్నె। గున్నరావె యన్నె। మిన్నరావె కప్పురంపు దిన్నెరావె॥౨॥ కలికిరావె మరునిపూ। ములికిరావె విలుకల। కొలికిరావె వజ్రాలపలకరావె॥౩॥ కస్తురివిల్తుతేజిరావె। కొమ్మరావె ముద్దుల। గుమ్మరావె కనకంపు। బొమ్మరావె॥౪॥ బోణిరావె సైకత। శ్రోణిరావె యంబుజ। పాణిరావె యళికుల వేణిరావె॥౫॥ సఖియరావె చెలియరావె। చానరావె చేడెరావె। కొమ్మరావె కోర్కెములను। గోరిదంతము॥౬॥ గరుడవాహనములుమంచి। గౌరికుంకుమములురత్న। సరులుపచ్చగన్నెరులు। సన్నదినసులు। కలయగాను కూర్చిహస్త। కంకణధ్వనులు మెరయ। నందెచప్పుళ్లు ఘల్లుమనగ దంచిరి॥ సువ్విసువ్వి సువ్వి సువ్వి సువ్విసువ్విసువ్విసువ్వి। సువ్వియాని బాడిరి సుదతులందరు॥౨౪౪॥

అంగనలందరు నతిచిత్రతరముగ।
ముత్యాలమ్రుగ్గులను మోదమున నుంచ। శ్రీ॥౨౪౫॥
నాగప్పసానియైన యరుంధతీదేవి।

తద్విధులెల్లను దగురీతి జేసె॥ శ్రీశివా॥ ౨౮౬॥
సతిపతులచ్చోట సంతోషమునసుండ।
హరియిచ్చెకానుకనైశ్వర్యములను॥ శ్రీ॥ ౨౮౭॥
మామయల్లునికిచ్చె మాణికకిరీటాదిక।
బహుమూల్యవస్తువుల్ బరిఢవిల్లగను॥ శ్రీశి॥ ౨౮౮॥
బ్రహ్మేంద్రముఖ్యులు బహురీతికట్నముల్।
చదివించియొసగిరిసకలభాగ్యములు॥ శ్రీశి॥ ౨౮౯॥
కూరాడునీరాడు గొబ్బునదోణికింద।
యతివేట్కబాన్పుకిరా సతీపతులు॥ శ్రీ॥ ౨౯౦॥
యువతులుయ్యాలలోన నొకబొమ్మనుంచుచు।
సరససంగముజేర్చి యతిహర్షమునను॥ శ్రీశి॥ ౨౯౧॥
జోజోయటంచును జోలలుబాడిరి।
చోద్యముగనందరికి హృద్యంబుగాను॥ శ్రీ॥ ౨౯౨॥
మిథునతాంబూలముత్తైలతలాదంపతులు।
కిచ్చిరంతవసంత మెలమిచేబూని॥ శ్రీశివా॥ ౨౯౩॥
ఒకరిపైనొకరును నొగిజల్లులాడుచు।
మంచిగిసంభ్రమంబొప్పుచును మెరయ॥ శ్రీ॥ ౨౯౪॥
శ్రీవిష్ణుదేవుండు శ్రీశంకరునిమీద।
మరదిహావిస చేసి వరకౌతుకమున॥ శ్రీశివా॥ ౨౯౫॥
కనకనాగములను కరములచేబూని।

కుందు మోదకమును గూర్మిచేజల్లె॥శ్రీశివా॥౨౫౬॥
శ్రీపతివత్సమున జెలువొందుక స్తుభ।
కనకాంబరప్రభ గాంచియీశ్వరుడు.శ్రీశి॥౨౫౭॥
కుందు మోదకమని పొంకముగ నూహించి।
భ్రమచెతనుండెను పరమహర్షమున॥శ్రీ॥౨౫౮॥
శ్రీభామినీళులు చెలగి పార్వతిపైని।
చెలరేగి జల్లిరి యలవసంతమును॥శ్రీశివా॥౨౫౯॥
పంకజాక్షుడు తన పత్నులదరికేగి।
మూడుహస్తములచే ముత్యారను బట్టి॥శ్రీశి॥౨౬౦
సోదరియగు నుమ కుసుమగానందిచ్చె।
వాలవచేతిచే నలవసంతమును॥శ్రీశివా॥౨౬౧॥
అందిచ్చి వారిపై నాగారిచేతనె।
చింపె వసంతమును నిండు వాసమున॥శ్రీశివా॥౨౬౨॥
శ్రీశారదాదేవి చెలగి మేనకతోడ।
సరసమాడుచు నతిసంతసము జెందె॥శ్రీశివా॥౨౬౩
నలువయు జెలిమిచే నగరాజుతోగూడ।
సయ్యాటలను జెలగె సరసంబులలర॥శ్రీశివా॥౨౬౪
సర్వలోకజనులు సంతోష మొందుచు।
నప్సరసలతో గూడియతి కౌతుకముల॥శ్రీశివా॥౨౬౫
ఓలలాడిరి మిగుల నుత్సాహములు మీర।

జల్లులాడి వసంత జలధినీదుదును ॥శ్రీశివా॥ ౨౬౬॥
అంతనా హిమవంతు డానందభరితుడై।
భూరిసంభావనలు భూసురులకిచ్చి॥శ్రీశివా॥ ౨౬౭॥
విద్వాంసులకుమరియు వివిధవిశేషజ్ఞ।
కవినటగాయకనివహంబునకును ॥శ్రీశివా॥ ౨౬౮॥
అమిత సత్కారము లమరంగ జేసి।
వందిమాగధులకు యివారముల్వేలగ ॥శ్రీశివా॥ ౨౬౯॥
అప్పుడా హిమవంతు డంబికను శంభునకు।
నప్పగించుటకు దానొప్పగా దలచి॥ శ్రీశివా॥ ౨౭౦॥
విడిదికి దోడ్కొని విభవమింపొందంగ।
శివుచేతిలో గౌరి చెయ్యుంచి పలికె॥ శ్రీశివా॥ ౨౭౧॥
పరమేశ వినుమిపుడు ప్రార్థనా నీవు నా।
యల్లుడవౌటచే నయితి ధన్యుడను॥ శ్రీశివా॥ ౨౭౨॥
పూర్వము చేసిన పుణ్యముల్ ఫలియించె।
సకలభాగ్యంబులు సమకూరె నింటి॥శ్రీశివా॥ ౨౭౩॥
తను లేమియెరుగదు పసిబిడ్డయీబాల।
బుద్ధులన్నియు నేర్పి దిద్దుకోవలెను ॥శ్రీశివా॥ ౨౭౪॥
సర్వజ్ఞులగుమీకు సరణి దెలియని దేమి।
పుత్రికాప్రేమచే బూనిపల్కితిని ॥ శ్రీశివా॥ ౨౭౫॥
సర్వభారంబును సకలబాధ్యతయును।

సర్వేశ్వరా నీదె సమకట్టు చూడ। శ్రీశివా॥ ౨౭౬॥
అనుచు ప్రేమ నిజారాధ్యుఁ డూర్మితో ననియె।
నా శిరశ్శిఖామణివె నాముద్దుపట్టి॥ శ్రీశివా॥ ౨౭౭॥
పతియన్న గురుఁడన్న పరదైవమన్నను।
సపథంబు సగను నాసచాలిపుడె। శ్రీశివా॥ ౨౭౮॥
అతిభక్తి పతిమాట కడుగు పాటకుమఱ।
[illegible]త్తయుల్లాసతంబుఁ బలుకు నెప్పుడు॥ శ్రీశివా॥ ౨౭౯॥
అనుచును బోధించి యచ్యుతునీక్షించి।
కన్నీరు గునించుచు గద్గదికననియె॥ శ్రీశివా॥ ౨౮౦॥
నారాయణస్వామి నయముతో నీయానునను।
నీపుత్రిగాఁ జూచి నెనరుంచ మరియు॥ శ్రీశివా॥ ౨౮౧॥
తాపాడవలెనని కలకలలాడిన।
జనులకు బాష్పములు జలజలను రాలె॥ శ్రీశి॥ ౨౮౨॥
అంత హిమవంతునకయె శ్రీవిష్ణుఁడు।
చింతనీకేటికి సంతసము వేళ॥ శ్రీశివా॥ ౨౮౩॥
ఈవధూవరు లెప్పుడేకశరీరులయి।
యెడబాయకుండుదు రెలమిమీరగను॥ శ్రీశి॥ ౨౮౪॥
అనవిని హిమవంతు డతిసముచితంబుగా।
దూకునకల్లునకు కూర్మితోనపుడు॥ శ్రీశివా॥ ౨౮౫॥
రత్నజవాహిరీ రహిమీరుచున్నట్టి।

కనకాంబరములును ఘనత జెన్నొందఁ॥ శ్రీశి॥ ౫౮॥
రథగజాశ్వపదాతి రాజితబలములు।
దాసదాసిజనులుదగియుండగాను॥ శ్రీశివా॥ ౫౭॥
ఆరణంబుగానిచ్చి యతికుతూహలముతో।
నథ వృనిపార్వతిని నంపకముచేసె॥ శ్రీశివా॥ ౫౮॥
అనతిదూరంబేగి యాహిమవంతుండు।
మరలియింటికివచ్చి మహనీయముగను శ్రీ॥ ౫౯
బ్రహ్మాదిసురలకు బంధులకుమిత్రులకు।
కట్నంబులర్పించి కడుసత్కరించె॥ శ్రీశివా॥ ౬౦॥
తానునుదనపత్ని తగురీతి శ్రీభూమి।
నీళాసమేతుడగు నీరజదళాక్షు॥ శ్రీశివా॥ ౬౧॥
పదములుభక్తిచే బాగుగాపూజించి।
వైకుంఠమునకనిపె వరభక్తియలర॥ శ్రీశివా॥ ౬౨
బ్రహ్మాదులందరు పరమసంతుష్టులయి।
ఆశిషంబులుచేసి యతివేడ్కజనిరి॥ శ్రీశివా॥ ౬౩
బ్రహ్మాదిసురలును పరమఋషివర్యులును।
వెంటనేతేరంగ విభవమలరంగ॥ శ్రీశివా॥ ౬౪
అలఘులవర్ణము లమరులుకురియింప।
నప్సరసస్త్రీలంత నతివేడ్కనాడ॥ శ్రీశివా॥ ౬౫
దేవదుందుభులును తేజరిల్లగమోయ।

మంగళవాద్యముల్ మహిమరెట్టిల్ల॥ శ్రీశి॥ ౨౯౬
ప్రమథగణాదులు పార్శ్వములందుండ।
పరమభక్తినిబరాబరులుసేయంగ॥ శ్రీశివా॥ ౨౯౭
ముత్తలందరుసుమ ముక్తాక్షతలుజల్ల।
నెలతలందరుగూడి నివ్వాళులొసగ॥ శ్రీశివా॥ ౨౯౮
మంగళాశీర్వాద మహిమజెన్నొందంగ।
పెండ్లిపాటలశోభ బెంపొందివెలయ॥ శ్రీశి॥ ౨౯౯
శ్రీకరములయిమిగుల చెలువొప్పుచున్నట్టి।
కల్యాణకేతువుల్ ఘనతమీరగను॥ శ్రీశివా॥ ౩౦౦
శ్రీపార్వతినిగూడి శ్రీశంభుడరుదెంచె।
కైలాసగిరికిని కడుసంతసమున॥ శ్రీశివా। ౩౦౧
అంతశివాశివు లంతఃపురంబునకు।
జనిప్రవేశించిశుభ సదనంబునందు॥ శ్రీశివా। ౩౦౨
బ్రహ్మాదిసురలకు బహువిధములచేత।
సత్కారములుచేసి సరవినంపించి॥ శ్రీశివా॥ ౩౦౩
సుముహూర్తమునవారు శోభనమింపొంది।
యలరుచునుండిరి సలలితంబుగను॥ శ్రీశివా॥ ౩౦౪॥
ఇతరేతర ప్రేమలతిశయిల్లుచునుండ।
సకలసౌఖ్యంబుల నలరిరెల్లపుడు॥ శ్రీశివా॥ ౩౦౫॥
ఇటులుండ నొక్కనాడీశుండు మదిలోన।

పార్వతిభావంబు పరికింప దలచి॥శ్రీశివా॥౩౦౬॥
తనమాలిభృంగిని దగియున్నంగమున।
తరుణిగాజేసి మంతనమునను నుండె।శ్రీశివా॥౩౦౭
ఆర్యచెలియొక్కతె యాపంతఁ గనుగొని।
యతికోపమున వచ్చి యింటికపు దెల్పె॥శ్రీశి॥౩౦౮
అతికోపమలరంగ నప్పార్వతీదేవి।
చిగవిరలాడుచు చెలితోడ ననియె॥శ్రీశివా॥౩౦౯॥
పయింతలోగూడె నెలనాగనాపతి।
సందియంబుంచక సఖిదెల్పఁగదవె॥శ్రీశివా॥౩౧౦
అనవిని చెలిబల్కె నదెవచ్చె భృంగియు।
నాతఁడనడిగిన నంతయును దెలుపు॥శ్రీశివా॥౩౧౧॥
అని చెప్పగా భృంగి నంబికయడుగంగ।
కలహముచాబెంచ దలది యిట్లనియె॥శ్రీశి॥౩౧౨।
పటిహాసంబున బోటిశిరమందు।
సూటిగానుంచెను చాటుజేయుచును।శ్రీశివా॥౩౧౩
తల్లివస్త్రము చూలు డాచంగవలదని।
నిజముజెప్పితినమ్మ నెనరుంతువనుచు॥శ్రీశి॥౩౧౪।
ఈమర్మమంతయు మీమదినుంచవలె।
బయలుబడినను మాడు బాములాగివచ్చు॥శ్రీశి॥౩౧౫
అనవిని పార్వతి యతివేగమున లేచి।

యలక చేగృహమునకునతి వేగజనిమె ॥శ్రీశి॥ ౩౧౬॥
అచటును నేలపై నసుకుసురనుచును।
బొరలుచుబడియుండిపొలుపుదప్పుచును॥శ్రీశి॥ ౩౧౭
కన్నులనీర్నించి కలవాణినింగాంచి।
యింతరో వినుమమ్మ యీవింతవార్త।శ్రీశి॥ ౩౧౮॥
కలనైన నెరుగము గదవెయిట్లవ్రనః।
గంగనుగూడెనట గరళకంఠుండు ॥శ్రీశివా॥ ౩౧౯॥
చిన్ననాటినుంచి శివుడేధవుడటంచు।
నధికతపోనిష్ఠ నతనిజేకొంటి॥ శ్రీశివా॥ ౩౨౦
అహహ పూర్వపుణ్యమర యనిట్లు ఫలించె।
నేమిసేయుదు ఎఖుడింతేపనికొప్పె॥శ్రీశివా॥ ౩౨౧
అతివరో నామాట కడుగుచాటనివాడు।
గయ్యాళిగంగను గలసిరాడామె ॥శ్రీశివా॥ ౩౨౨॥
కులగోత్రజనాన్నేను కూలనౌసన్వడది।
వెలతనొకతెను దనతలమీదనుంచె ॥శ్రీశివా॥ ౩౨౩॥
ప్రాణేశుదయలేని పరమభాగ్యంబేల।
శక్రదనమదియేల జవ్వనంబేల ॥శ్రీశివా॥ ౩౨౪॥
అనుచుజింతా క్రాంతమైనగౌరినిజూచి।
కన్నీరునించుచు గలవాణియనిమె॥శ్రీశివా॥ ౩౨౫॥
దంతిగమన్నరో యింతచింతనీకేటికి॥

నేనునీదాననై నెనరుగానుండ॥ శ్రీశివా॥ ౩౨౬॥
నీపతినిను జేరి నెమ్మిచేసెప్పుడు।
బ్రతిమాలినటు జేతు నతిశయంబుగను॥ శ్రీశి॥ ౩౨౭॥
వారీమణులకెల్ల వాధులగూర్పంగ।
జెలికత్తెలే గారె చెలిమిమీరగను॥ శ్రీశివా॥ ౩౨౮॥
సెలవొసంగుము వేగ శివుదోడి దెచ్చెద।
ననిజనిశంకరు గనిమ్రొక్క నతడు॥ శ్రీశివా॥ ౩౨౯॥
మంతనంబున దన కాంతవార్తలనడుగ।
వింతగానగుచు నాయింతి యిట్లనియె॥ శ్రీశివా॥ ౩౩౦॥
అంబిక చెలికత్తెనై చెలంగుచునుండి।
యంతరంగపుమాట లర్థమా తెలుప॥ శ్రీశి॥ ౩౩౧॥
అనవినిశంకరుండనియె గలవాణితో।
గంగవృత్తాంతము గౌరివిన్నదియో॥ శ్రీశి॥ ౩౩౨॥
అనియడుగ నాయింతి యనియె శంకరునితో।
దాపేల జెప్పెద దగవినుము దేవ॥ శ్రీశివా॥ ౩౩౩॥
సర్వము దెలిసెనీ సతికిమహాదేవ।
యతిలెంపుచేసుండె నార్యవిరసముగ॥ శ్రీ॥ ౩౩౪॥
కావున గౌరికి గనబడకుండగ।
వచ్చితివిటకను వరవేగగతిని॥ శ్రీశివా॥ ౩౩౫॥
కలవాణిమైనను దెలువదామొనొకింత।

యనిననునిందింతువనుచు జెప్పితివి॥ శ్రీశివా॥ ౩౩౬॥
అనవినియాహారుం డాత్మతల్లడమొంది।
చిత్తముఝుల్లన చెలికిట్లనియె ॥ శ్రీశివా॥ ౩౩౭॥
దాక్షాయణిని నేను దగవెరుంగుదునని।
కోమలివద్దికి గొబ్బునను జనియె ॥ శ్రీశివా॥ ౩౩౮॥
వినయమునవచ్చిన విభుజూచి పార్వతి।
శహాలుము సుంగిడి శయనించియుండ॥ శ్రీశి॥ ౩౩౯॥
ఈశ్వరుండుదరిజేరి యింతితోనపుడనియె।
కొమ్మరో నాపైని కోపమెటుగలిగె॥ శ్రీశివా॥ ౩౪౦॥
పలుకవేటికినిన్ను బలుమారు బ్రార్థింప।
కఠినత్వమేరీతిగలిగెనాపైని ॥ శ్రీశివా॥ ౩౪౧॥
చలముచాలించుమని పలికినపతివైపు।
చురచురంజూచుచు సుదతియిట్లనెను॥ శ్రీశి॥ ౩౪౨॥
చాలుచాలొప్పిమిట మేలమాడుటదేల।
యెన్నినేర్చితివహహా యింతలోపలనె॥ శ్రీ॥ ౩౪౩॥
ఈవగలీమాయ లీతక్కులెల్లను।
కుటిలాత్మనావద్ద కొరగావుసుమ్ము ॥ శ్రీశివా॥ ౩౪౪॥
పైనమృతంబును బరగలోనవిషంబు।
గలనీమమాటలు గడునమ్మదగునె॥ శ్రీశివా॥ ౩౪౫॥
నీస్వభావంబెల్ల నిక్కంబుగాదెలిసె।

నీప్రియను గూడుము నిశ్చితంబుగను ॥శ్రీశివా॥ ౩౮౬॥
కైలాససుందర కందరస్థలులందు।
విహరించుమింపొంది విలసితంబుగను ॥శ్రీశి॥ ౩౮౭॥
అనుచు కలస్వనమలర నశ్రులునించ।
హరుడు కౌగిట జేర్చి యతివ నలరించి ॥శ్రీశివా॥ ౩౮౮॥
కన్నీరు దుడుచుచు గడు లాలనము జేసి।
యంతరంగక్రోధ మింతి కెడబాపి ॥శ్రీశివా॥ ౩౮౯॥
నీకు వశ్యుడనౌదు నిరతంబు ననుచును।
సవిలాసముగనుండె శివతో శివుండు ॥శ్రీశివా॥ ౩౯౦
అంతట నాగంగ యచటికి నేతేర।
నంబికగనియానె నధికకోపమున ॥శ్రీశివా॥ ౩౯౧॥
ఎందుండి వచ్చితి విందుధరు చెంతకు।
ఎంతయోయుంతినీ కెంత సాహసమె ॥శ్రీశి॥ ౩౯౨॥
ఎంతనిబలికెద నింతిరో వినుమమ్మ।
చెంత నేయుంటినా శాంకుదయజెంది ॥శ్రీశి॥ ౩౯౩॥
అనిగంగ బలుకంగ హరుడిద్దరిం జూచి।
యనునయ మొప్పంగ నపుడిట్టులనియె ॥శ్రీశి॥ ౩౯౪
సాధారణులవలె సఖ్యమించుక లేక।
జగడంబులాడుట సతులకనుదగునె ॥శ్రీశివా॥ ౩౯౫॥
అనిన గౌరీగంగలలుకలు విడనాడి।

యన్యోన్యమైత్రి చేనలరారుచుండి ॥శ్రీశి॥ ౩౫౬॥
చాలెంమధరఁగూడిబహుసౌఖ్యసంపత్తి।
ననుభవింపుచునుండి రతిహర్షమునను ॥శ్రీశి॥ ౩౫౭॥
ఇటులుండగాపుత్రుడీశ్వరునకుఁగల్గె।
నింద్రాదిదేవత లింపొందియలరి ॥శ్రీశివా॥ ౩౫౮
పరమేష్ఠిబలికినపలుకునిజంబాయె।
ననిశంభుసన్నిధికరిగియిట్లనిరి॥శ్రీశివా॥ ౩౫౯॥
శంభో మహాదేవ శంకరజగదీశ।
మముబ్రోవుదయతోనుమహనీయమూర్తి ॥శ్రీ॥ ౩౬౦
తారకాసురుడనుదైత్యేయుబాధచే।
నతికష్టములుబొందియరుగుదెంచితిమి ॥శ్రీ॥ ౩౬౧
వానిఁవధియింపవశముగాకున్నది;
సేనకుసేనానిలేనిహేతువున ॥శ్రీశి॥ ౩౬౨॥
కావునమీసుతుకడువేగమునఁబిల్చి।
వానివధింపించవలయునోదేవ ॥శ్రీశివా॥ ౩౬౩॥
అనఁనిశంకరుండాకుమారస్వామి।
నతితోషమునఁబిల్చియంపెనందరిని। ॥శ్రీశి॥ ౩౬౪॥
అంతనాసేనానియాదైత్యువధియించె।
సకలభువనంబులుసంతసముజెందె ॥శ్రీశి॥ ౩౬౫॥
సరవితోనీకథ జదివినవిన్నను।

సర్వేశ్వరుండొసగు సర్వసంపదలు ॥శ్రీ॥౩౬౬॥
వంశాభివృద్ధిగా వర్ధిల్లు చుందురు।
ధరణిలోనా చంద్రతారార్కముగను॥శ్రీశ్రీ॥౩౬౭॥
విద్వాంసులకునతి వినయమెలర్పఁగ।
విశదీకరించెదవిన్న పంబొకటి ॥శ్రీశివా॥౩౬౮॥
భక్తినే జేసినభవునిపరిణయకథ।
దప్పులొప్పులు సేయవగ్ర స్తుతింతు ॥శ్రీశి॥౩౬౯॥

ఆనంద భైరవి-ఆదితాళము.

జయపార్వతీశ్వరులకు। జయమంగళం ॥అనుపల్లవి॥సుకవిలోకస్తుత్యులకు। శుభమంగళం॥ నిగమాంతసంవేద్యులకు। నిరుపమచారిత్రులకు। నిఖలదేవసేవ్యులకు। నిత్యమంగళం॥జయ॥ భక్తరక్షాదీక్షులకు। భవబంధవిమోక్షులకు। పరమపక్షాధ్యక్షులకు। భవ్యమంగళం॥జయ॥ సామగానలోలులకు। సోమరేఖాధారులకు। సకలశుభదాయకులకు।సర్వమంగళం॥జయ॥ మృత్యుంజయనిశ్శంకభూప।మృదుతరహృద్వాసులకు। సత్యశ్రీస్వరూపులకు। సదామంగళం॥ జయపార్వతీశ్వరులకు జయమంగళమ్॥౩౭౦॥

గద్యము.

ఇది శ్రీమన్నిశ్శంకవంశపయః పారావారరాకా
సుధాకరులును శ్రీమద్వేంకటనిశ్శంకపౌత్రులును,
శ్రీపెద్దన్ననిశ్శంకపుత్రులును, శ్రీసన్నాసమాం
బాగర్భసంజాతులును, సంగమవలసరాజధాన్య
ధినాథులునైనశ్రీమన్మృత్యుంజయ నిశ్శంక
భూపాలునిచే శ్రీమదుమా మహేశ్వర
ప్రీతిగ శ్రీవిశ్వేశ్వరాంకితంబుగర
చియింపంబడినగౌరీవివాహమం
దలి సర్వముం దృతీయా
శ్వాసము.

శ్రీరస్తు. స్వస్త్యస్తు.

10601